నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి నేతాజీ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని నాజీతండాకు చెందిన బానోతు బద్రు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి అండగా నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల నగదు, 50 కేజీలు అందించి అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి సహకరించిన ప్రతిఒక్కరికి కన్నెరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జ్యోతుల నగేష్, గుగులోతు బాలునాయక్, షేక్ ఫరీద్ పాషా, షేక్ అన్వర్ పాషా, రాజ్ కుమార్, కొత్తకొండ అరుణ్ కుమార్, తూనం రాము, ఉప్పరపల్లి రాజ్ కుమార్, సజన, శిరీష, శైలజ, శ్రీనివాస్, వేనం ప్రవీణ్ కుమార్ , ప్రశాంత్, విజయ్, రమేష్, రాజు, మహేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-సంగెం

బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధి కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకానప్పటికీ బీఆర్ఎస్‌నాయకులు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సోమవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గవిచర్ల ఎంపిటిసి గూడ సంపత్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అచ్చ నాగరాజు, సొసైటీ డైరెక్టర్ జనగాం రమేష్, నాయకులు మెట్టుపల్లి రమేష్, ఇండ్ల రవికుమార్, చెవ్వ మొగిలి, మడత కేశవులు,మాజీ సర్పంచులు గుండేటి ఎల్లయ్య, ఏనభోతుల సదయ్య, వివిధ గ్రామల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ర్యాలీకి అనుమతి ఇవ్వాలని ఏసీపీకి వినతి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు ర్యాలీకి అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం కార్మిక సంఘాల నాయకులు వరంగల్ ఏసీపీ బోనాల కిషన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ముక్కెర రామస్వామి, గన్నారపు రమేష్, ఐఎఫ్‌టియు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, పుల్లారమేష్‌లు మాట్లాడుతూ ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుండి పోచమ్మ మైదాన్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎంతోమంది కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించడం అంటే కార్మికుల పొట్ట కొట్టడమేనన్నారు. కార్మిక, కర్షక విధానాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న నిర్వహిస్తున్న సమ్మెలో కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మికసంఘాల నాయకులు పాశం రవి, యాకూబ్, యాదగిరి, సుధాకర్, ఏలేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి ఇండస్ట్రియల్ ఏరియాలో సమ్మె నోటీసులు



ఈనెల 16న జరుగుతున్న కార్మిక సమ్మె, గ్రామీణ బంధు విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం కార్మిక సంఘాల నాయకులు ప్రగతి ఇండస్ట్రియల్ ఏరియా గొర్రెకుంట క్లస్టర్‌లో సమ్మె నోటీసులు, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఇనుముల మల్లేశం, సుంచు కనకయ్య, సుధాకర్, రామ్‌చందర్, గొంగళ్ళ ఐలయ్య, యాకయ్య, రఘుపతి, బోసు, తరుణ్, ఇనుముల శ్రీనివాస్, నాయిని రమేష్, సుధమల్ల అశోక్, ఇసంపల్లి కరుణాకర్ పాల్గొన్నారు.



సంగెం : మోడీ ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక మనువాద విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా తలపెట్టిన ఫిబ్రవరి 16న జరిగే భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. సోమవారం కుంటపల్లిలో రౌండ్ టేబుల్ సమావేశం కార్మిక సంఘం నాయకులు దుబ్బాక రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ టీం ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల ఫిబ్రవరి 16న భారత్ బంద్ విజయవంతం చేయాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇవ్వకుండా, రైతులపై కేసులను పెట్టి ఇప్పటివరకు రద్దు చేయకుండ కాలయాపన చేస్తున్నదన్నారు. అదేవిధంగా కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తూ, కార్మిక చట్టాలను పాతవిధానంలో కొనసాగించాలన్నారు. గ్రామీణ భారత్ బంద్ ను వ్యాపారవేత్తలు, వాణిజ్య సంస్థలు, చిన్న చిన్న వ్యాపారులు, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోనె రామచందర్, రౌతు శ్రీనివాస్, హమాలి సంఘం నాయకులు గుండేటి స్వామి, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలపై అధికారుల విచారణ



నవతెలంగాణ-నర్సంపేట

దామెర చెరువులో అక్రమ మట్టి తవ్వకాలపై అధికారులు విచారణ చేపట్టారు. సోమవారం మండంలోని రాజుపేట ఏజన్సీ పరిధిలోని దామెర చెరువులో అక్రమ మట్టి తవ్వకాల ప్రదేశాన్ని ఐబీ ఏఈ నిథిన్, ఎస్ఐ రాజు, గిర్దావర్ రజాక్ సందర్శించారు. చెరువ వద్ద ఉన్నహిటాచ్ ఎక్స్‌వేటర్‌ను సీజ్ చేశారు. ఐబీ ఏఈ నిథిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. చెరువులో అక్రమ తవ్వకాలు కఠిన చర్యలు చేపడుతామన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలేవి

నవతెలంగాణ-పర్వతగిరి

విధుల పట్ల అలసత్వం వహిస్తున్న దౌలత్‌నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై మండల స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంలో అంతర్యం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే దౌలత్‌నగర్‌లో పంచాయతీ కార్యదర్శిగా సుమలత గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నారు. సదరు అధికారి బాధ్యతలు విస్మరించి, విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల నుండిపలు ఆరోపణలు వస్తున్నాయి. అయినా ఆ ఉద్యోగిపై సంబంధిత అధికారులు జాలి చూపుతున్నారనే విమర్శలు గ్రామ ప్రజల నుండి వస్తున్నాయి. పని చేయని పంచాయతీ కార్యదర్శి మాకొద్దు అని ఇటీవలే జీపీడీపీ గ్రామసభలో గ్రామస్తులు పట్టుబట్టారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిని, వేరే గ్రామానికి బదిలీ చేసి సమర్థ అధికారిని తమ గ్రామానికి కేటాయించాలని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్‌కు సింగం యూత్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. పలు మార్లు ప్రస్తుత కార్యదర్శికి మెమోలు జారీ చేసి ఆమెకే వత్తాసు పలకడం మండల స్థాయి అధికారులకే చెల్లిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని పలు పత్రికల్లో ప్రస్తావించగా ఇంకా ఎవరూ తప్పు చేయడం లేదా ?... వేరే గ్రామాల్లో సైతం ఇలాగే కొనసాగుతుందని ఓ అధికారి ఆమెకు వంత పాడటం విశేషం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సదరు ఉద్యోగిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి మా గ్రామ అభివద్ధికి సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ విషయంపై సోమవారం 'నవతెలంగాణ' ఎంపీడీవోను వివరణ కోరగా ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, సింగం యూత్ అసోసియేషన్ కోరిన విధంగా పూర్తిస్థాయి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు లేఖ ద్వారా తెలియపరచినట్లు వివరించారు.

హరితహారం నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయాలి

- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య





నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో హరితహారంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో హరితహారం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో లక్ష్యం మేరకు 25.95 లక్షలు మొక్కలు నాటడం జరిగిందని, 2024 సంవత్సరంలో 25.85 నిర్దేశించిన లక్ష్యా లను సాధించుటకు ప్రణాళికబద్ధంగా కషి చేయాలని అధి కారులను ఆదేశించారు. 2025 సంవత్సరానికి హరిత హా రం కింద అవసరమయ్యే మొక్కలలక్ష్యాల ప్రణాళికలు రూ పొందించాలని సూచించారు. ప్రతిశాఖకు నిర్దేశించే లక్ష్యాన్ని పెండింగ్ లేకుండా పూర్తిచేసే విధంగా పనిచేయాలని అన్నారు. జిల్లాలోని సంబంధితశాఖలకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలన్నారు.

జిల్లాలో హరితహారం క్రింద మొక్కలు నాటడం తోపాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాఖడే, జిల్లా అటవీశాఖ అధికారి అర్పణ, జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారి సంపత్‌రావు, డీపీఓ కల్పన తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

ప్రజావాణిఅర్జీలు సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సమావేశపు హాల్‌లో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ పథకాలకు కావలసిన అర్హతలనుబట్టి వారికి మంజూరు చేసే విధంగాచర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేటి ప్రజావాణిలో మొత్తం 53 దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. వాటి వివరాలు రెవెన్యూ శాఖకు సంబంధించి 29, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు4,డీసీ ఎస్ 1, డీపీఓ 2, డిఆర్డిఏ1, కమిషనర్ ఆఫ్‌పోలీస్1, ఉపాధి కల్పన కార్యాలయాలకు 4, ఎంజీఎం1, వ్యవసాయశాఖ 1, ఎల్‌డీఎం 3, డీసీఓ 1, మైనారిటీ వెల్ఫేర్ 1,పశుసంవర్ధక శాఖ 1, డీడబ్ల్యూ ఓ 1, జిల్లా విద్యాశాఖ 2, ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే, ఆర్డిఓ వాసు చంద్ర, డీ ఆర్డిఏ పిడి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలి

- జీడబ్ల్యుఎంసీ ఇంచార్జీ కమిషనర్ రాధికగుప్తా



నవతెలంగాణ-వరంగల్

పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికగుప్తా అన్నారు. సోమవారం బల్దియా పరిధిలోని 18, 27, 28 డివిజన్లలో శానిటేషన్, నీటి సరఫరా, పన్నుల వసూలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ చౌరస్తా, పోస్టాఫీసు, రామన్నపేట, పిన్నవారి వీధి, బట్టల బజార్, ఓల్డ్ బీట్ బజార్, అండర్ రైల్వేబ్రిడ్జి, ఎస్2 ప్రాంతంలో శానిటేషన్ స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓల్డ్‌బీట్ బజార్ ప్రాంతంలో అపరిశుభ్ర వాతావరణంలో దుకాణాలు నిర్వహిస్తున్న ఇద్దరు ఉల్లిగడ్డలవ్యాపారులకు జరిమాన విధించాలని ముఖ్యఆరోగ్యాధికారిని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇంచార్జీ కమీషనర్ మాట్లాడుతూ డ్రైనేజీలను క్రమంతప్పకుండా శుభ్రంగా ఉండేలా, చెత్తనిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. పరిశీలనలో భాగంగా 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్ పలు స్థానికంగా ఉన్న సమస్యలను ఇంచార్జీ కమీషనర్ దృష్టికి తీసుకువస్తు స్మార్ట్ సిటీ పైపుల వల్ల తమ డివిజన్‌లో చాలా సమస్యలు ఉత్పన్నం అవుతు న్నాయని, వాటి వల్ల పైపుల్లో సిల్ట్ పేరుకు పోయి నీటి సరఫరా సక్రమంగా జరుగడం లేదని, తాత్కాలికం ఏర్పాటు చేసిన వరంగల్ బస్ స్టాండ్ ను ప్రస్తుతం మేడారం జాతర పాయింట్ గా వాడుతున్నారని అక్కడ రోడ్డు విస్త రణ జరుగక పోవడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంత రాయం ఏర్పడుతుందని, గోల్డెన్ త్రిషోల్డ్ పాఠశాల ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేయాలని కోరారు.

అబ్బనికుంట ప్రాంతంలో నీటిసరఫరా తీరు పరిశీలనలో భాగం గా స్థానికం ప్రజలతో మాట్లా డిన ఇంచార్జీ కమీషనర్ తాగునీరు సరిగా వస్తుందా? నీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?అని అడగగా ఏలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.అనంతరం నయీం నగర్ ప్రాంతం లో పర్యటించిన ఇంచార్జీ కమీషనర్ పన్ను వసూళ్ల పురోగతినీ పరిశీలించి ప్రణాళిక బద్ధంగా పన్నుల సేకరణ జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఈ లు సారంగం,రవి కిరణ్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏఈలు సతీష్ హబీబ్ సౌజన్య,శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు సంపత్ రెడ్డి, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులది ఆత్మహత్య కాదు... హత్యే



నవతెలంగాణ-ఖానాపురం

యాదాద్రి భువనగిరి గిరిజన హాస్టల్లో ఉంటూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు భవ్య, వైష్ణవి ఆత్మహత్యక చిత్రీ కరిస్తున్న హాస్టల్ వార్డెన్, ఆటో డ్రైవర్‌చేసిన హత్య అని ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని బుధరావుపేటలో వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల ఆత్మహత్యలుగా చిత్రీకరిస్తున్న భాగంలో హాస్టల్ వార్డెన్, ఆటో డ్రైవర్ తో సహా వంట మనిషి, పిఈటి టీచర్ హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ప్రభుత్వం ఉండాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ, నివసించడానికి నివాసంతో పాటు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. విగ్రహ ఆవిష్కరణలో ఆల్ ఇండియా ఓబిసి జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, స్వాతంత్ర్య సమరయోధుల సంఘం అధ్యక్షురాలు వనితక్క, అరుణ, చపర్తి కుమార్ గడ్డె, సిద్దిరాజ్ యాదవ్, ప్రజా ఫ్రంట్ నాయకులు జనగాం కుమార్, రమక్క, అనిత, భవ్య తల్లితండ్రులు లలిత , కష్ణ, బుధారావుపేట మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఎంపిటిసి షేక్ మౌలానా యాకుబ్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఏఐకేఎఫ్ సమావేశాలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరల చెల్లింపు చట్టం, రైతు రుణ ఉపశమన చట్టం ఏర్పాటు తదితర డిమాండ్ల సాధనకై కేరళ రాష్ట్రంలో మార్చి 2 నుండి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్న అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ అబ్బనికుంట లోని రైతు భవన్ లో తెలంగాణ రైతు భాష పాక రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి చందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ సమావేశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు అన్నం పెడుతున్న అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకోకుండా వివరించేందుకు రైతుల కు ఆదాయ బ్రతుకుతెరువును కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కార్యగోనే కుమారస్వామి, నాయకులు బల్బకూరి నర్సయ్య, నాగూర్ల శంకర్ రావు, లడే గోపాల్, మోర్తాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్, పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-వరంగల్

ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలు జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటు న్నట్లు ఇంటర్మీడియట్ పరీక్షకు 26 సెంటర్స్‌లలో 12,620 మంది పరీక్షలకు హాజరవుతారని, అలాగే పదో తరగతి పరీక్షలకు 54 సెంటర్లలో 9455 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాస్తారని చెప్పారు.

విద్యార్థులు దూర ప్రాంతాల నుండి ఆర్టీసి బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సులను అందుబాటులో ఉంచాలని, పరీక్షా హాలులో విద్యార్థిని, విద్యార్థు లను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను లోపలికి అనుమతించరాదని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో అందుబాటులో ఉంచా లని, పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, త్రాగునీటి వసతి, పరి శుభ్రత నిర్వహణచర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రశ్నాపత్రాలను పోలీసు బందోబస్తు ద్వారా పరీక్షా కేంద్రాలకు, పరీక్ష ముగిసిన తర్వాత పోస్టల్ శాఖకు జవాబు పత్రాలను సీల్ చేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో తరలించాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు న విధులు నిర్వహించాలని, జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండేలాఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో ఉన్నతాధికారుల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు ఉన్నతాధికారులు బదిలీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 106 మంది డిఆర్‌డిఓలు, అడిషనల్ డిఆర్‌డిఓలు, డిపిఓలు, సిఇఓలు, డిప్యూటీ సిఇవోల బదిలీలు జరిగాయి. జిల్లాకు చెందిన పలువురు డిఆర్‌డిఓలు, జడ్పీ సిఇఓలు, డిప్యూటీ సిఇఓలు బదిలీ అయ్యారు.

ఉన్నతాధికారులు	ప్రస్తుత పోస్టింగ్	బదిలీ అయిన స్థానం
ఎ. శ్రీనివాస్‌కుమార్ డిడి, ట్రెజరీస్	డిఆర్‌డిఓ హన్మకొండ	డిఆర్‌డిఓ ములుగు
ఎం. విద్యాలత	సిఇఓ, భద్రాద్రి	హన్మకొండ జెడ్పీ సిఇవో
ఎస్. వెంకటేశ్వర్‌రావు	సిఇఓ, హన్మకొండ	ములుగు
ఎస్. ప్రసూనారాణి	సిఇఓ, ములుగు	భద్రాద్రి కొత్తగూడెం
పి. నరేష్, డిప్యూటీ సిఇఓ	డిఆర్‌డిఓ జగిత్యాల	డిఆర్‌డిఓ భూపాలపల్లి
డి. పురుషోత్తం, సిఇఓ	డిఆర్‌డిఓ భూపాలపల్లి	డిఆర్‌డిఓ మహబూబాబాద్
అర్. సన్యాసయ్య, డిప్యూటీ సిఇవో	డిఆర్‌డిఓ మహబాద్	డిఆర్‌డిఓ ఖమ్మం
కె. నాగపద్మజ, డిప్యూటీ సిఇఓ	డిఆర్‌డిఓ ములుగు	డిఆర్‌డిఓ హన్మకొండ
ఎం. సంపత్‌రావు, సిఇఓ	డిఆర్‌డిఓ వరంగల్	డిఆర్‌డిఓ జగిత్యాల
ఎస్. వసంత, డిప్యూటీ సిఇఓ	డిప్యూటీ సిఇఓ, జనగామ	డిప్యూటీ సిఇఓ వికారబాద్
టి. పవన్‌కుమార్	డిప్యూటీ సిఇఓ, కరీంనగర్	డిప్యూటీ సిఇఓ వరంగల్
డి. సరిత	డిప్యూటీ సిఇఓ, మేడ్చల్	డిప్యూటీ సిఇఓ జనగామ
బి. సాహితిమిత్ర	డిప్యూటీ సిఇఓ, వరంగల్	డిప్యూటీ సిఇఓ భూపాలపల్లి
పి. బాలక్రిష్ణ	అడిషనల్ డిఆర్‌డిఓ ములుగు	అడిషనల్ డిఆర్‌డిఓ సిద్దిపేట
ఎస్. వసుమతి	అడిషనల్ డిఆర్‌డిఓ వరంగల్	అడిషనల్ డిఆర్‌డిఓ భూపాలపల్లి
ఎల్. లక్ష్మీరామాకాంత్	డిపిఓ, భద్రాద్రి	డిపిఓ హన్మకొండ
వి. జగదీశ్వర్	డిపిఓ, హన్మకొండ	డిపిఓ, ములుగు
ఆర్‌ఎస్‌పి లత	డిపిఓ, భూపాలపల్లి	డిపిఓ, పెద్దపల్లి
కొండా వెంకయ్య	డిపిఓ, ములుగు	డిపిఓ, మేడ్చల్
వి. నారాయణరావు	డిపిఓ, వెయిటింగ్	డిపిఓ, భూపాలపల్లి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగాఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లాకలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులు పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.

వివిధ సమస్యలపై ప్రజల నుండి 89 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి.గణేష్, డీఆర్డీవో ఆకవరం శ్రీనివాస్‌కుమార్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-దామెర

మండలంలోని ల్యాదెళ్లలో వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో లాదెళ్ల గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేశారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగినది. రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు ఇవి శ్రీనివాసరావు జిల్లా పాలకవర్గ సభ్యులు బిల్లా రమణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, రెడ్ క్రాస్ డాక్టర్లు డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ మహమ్మద్ తాహర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్, సాగర్, పవన్, నరసింహ చారి, శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్న మోడీ

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీ.సారంగపాణి



నవతెలంగాణ-హస్మకొండ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలపై మోయలేని భారాలను మోపుతూ కార్పొరేట్ శక్తుల రూ.12.30 లక్షల కోట్ల బకాయిలను రద్దు చేసిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకి దక్కిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి అన్నారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, బంద్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై సారంగపాణి సోమవారం న్యూశాయంపేటలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్లకు పట్టం కడుతూ మరోవైపు దేశంలో కార్మిక రైతాంగ వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను అవలంబించారని వీరుపోరాడి సాధించుకున్న హక్కుల్ని పార్లమెంట్ సాక్షిగా నిర్వీర్యం చేసి, కార్పొరేట్ శక్తులతో మెప్పు పొందిన ఘనత కూడా మోడీకే దక్కిందన్నారు. దేశాన్ని అప్పులపాలు చేసి ప్రభుత్వ రంగసంస్థలను, దేశ సహజ వనరులను, ఎన్ఎంపి పాలసీ పేరుతో ప్రజల ఆస్తులు, గిరిజనుల అటవీహక్కులను మోడీకార్పొరేట్ శక్తులకు దారాధత్తం చేయడానికి కంకణం కట్టుకున్నాడన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్, మ్యూచువల్ సంస్థలకు కట్టబెట్టారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిధుల కోతతో నిర్వీర్యం చేశాడని విమర్శించారు. ప్రధానిమోడీ అనుసరిస్తున్న వినాశకర కార్మిక, క ర్షక,ప్రజావ్యతిరేక విధానాలు ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెబంద్‌లో ప్రజలంతా పాల్గొనాలని సారంగపాణి కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల ప్రజాసంఘాల నాయకులు జంపాల రమేష్, మురళి, శిరీష, లలిత, విమల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

గ్రేహౌండ్ కానిస్టేబుల్ మృతిపట్ల మంత్రి సంతాపం

నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ

జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కాటారం మండలంలోని మహాదేవ్‌పూర్ అటవీ ప్రాంతంలో వేటగాళ్లు వన్యప్రాణులను వేటాడం కోసం అమర్చిన కరెంటు తీగలు తగిలి గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఎ.ప్రవీణ్ కుమార్ మతి చెందడం పట్ల అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూంబింగ్ ఆపరేషన్ చేస్తుండగా ఈ సంఘటన జరగడం దురదష్టకరమని అన్నారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రవీణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి సమగ్ర వివరాలు సమర్పించాలని చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఎంసి పర్గెన్ ను మంత్రి ఆదేశించారు. అడవి జంతువులను వేటాడేందుకు వేటగాళ్ళు విద్యుత్ తీగలు అమర్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల వివరాలను సేకరించి గ్రేహౌండ్స్ తో పాటు స్థానిక పోలీసు అధికారులకు అందించాలని మంత్రి సూచించారు. తద్వారా వారు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ముం దస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వన్యప్రాణులను వేటాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని మంత్రి అటవీ అధికారులను ఆదేశించారు.

వేయిస్తంభాల దేవాలయంలో ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా కేంద్రంలోని చారిత్రాత్మకమైన వేయి స్తంభాల దేవాలయంలో మాఘమాసం మొదటి సోమవారం సందర్భంగా రుద్రేశ్వర స్వామికి ఆలయ అర్చకులు పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.

లోగోను మార్చడం కాదు... పరిపాలనలో మార్పుచూపించాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ తమ పద్ధతి మార్చుకోవాలని మార్చాల్సింది లోగోను కాదని తమ పరిపాలన మార్చుకోవాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండ బాల సముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్, జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాకతీయుల తోరణం, చార్మినార్ చిహ్నాన్ని ప్రభుత్వ అధికారిక లోగో నుండి తీసివేయడం ఈ ప్రభుత్వ మూర్ఖత్వమేనన్నారు. పోరుగల్లు లాంటి ఓరుగల్లు నగరంలో మేధావులు, శిల్పులు, కళాకారులు అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలను ఖండిస్తున్నామని అన్నారు. కాకతీయ తోరణంను రకరకాల పేర్లతో పిలుస్తారని అన్నారు. ఈ తోరణంలో హంసలు,మొసల్లు కనబడతాయని, కాకతీయ రాజులు పాలించినటువంటి చరిత్ర కలిగినటువంటి ఈ తోరణం గొప్ప చరిత్రకు మారుపేరుగా నిలుస్తుందన్నారు. ఇలా తీసేయడం అవివేకమని, పోరుగల్లు లాంటి ఓరుగల్లు నుంచి మరో పోరాటానికైనా సిద్ధమే అని అన్నారు. తెలంగాణ వాదులంతా కూడా ఆందోళన చెందుతున్నారని, క్యాబినెట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించేటువంటి తరుణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు మంత్రులుగా ఉన్నటువంటి సీతక్క, సురేఖ వరంగల్ కీర్తిని తగ్గించి రాష్ట్ర ముఖ్యమంత్రి తొలగిస్తానని అంటే మౌనంగా ఉండడం సిగ్గుచే టని అన్నారు .వరంగల్ పౌరుషం మీలో లేదా అని ప్రశ్నించారు. అనేకమంది శిల్పులు,గొప్ప చరిత్రకారులు రూపొందించినటువంటి ఈ తోరణం తొలగించడం పట్ల రాబోయే రోజుల్లో తెలంగాణ వాదులలో ఓరుగల్లు బిడ్డలందరితో ఖచ్చితంగా సమావేశం ఏర్పాటు చేస్తామని,మరో ఉద్యమం లేవనెత్తుతామని అన్నారు.మాయ మాటలు చెప్పి, 420 హామీలు, ఆరు గ్యారెంటీ లతో 100 రోజుల సమయం దగ్గరకు పడుతున్న కూడా అమలు చేయకుండా చేతగాని హామీలతో, అమలు కానీ హామీలతో నిస్సాయస్థితిలో ఉన్న ముఖ్యమంత్రి ఇటువంటి పనులను చేస్తూ అభివద్ధిని పక్కకు పెడుతున్నారని అన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, మీరిచ్చిన హామీలు నెరవేర్చని యెడల అసెంబ్లీలో,ప్రజాక్షేత్రంలో ఖచ్చితంగా ప్రశ్నిస్తామని అన్నారు.ఇకనైనా రెచ్చగొట్టే విధానం మార్చుకోవాలని ముఖ్యమంత్రి కి హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ మాట్లాడుతూ నీళ్లనిధులు నియామకాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, గడచిన పదేళ్లలో ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు. ఛలో నల్గొండ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఇప్పటి ప్రభుత్వానికి కాళేశ్వరం పైన క్లారిటీ లేదని, విజిలెన్స్ కమిషన్ వేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని పూటకో మాట మాట్లాడుతూ గత ప్రభుత్వం పై అనేక ఆరోపణలు చేస్తూ కాలం వెలదీస్తున్నారని అన్నారు.

ఈ సమావేశంలోరాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కూడా చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి,సుందర్ రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, మైనారిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నయీముద్దీన్, నాయకులు లక్ష్మీనారాయణ, రవీందర్, కేశవరెడ్డి, కుద్దూస్, శ్రీధర్ , జెండా రాజేష్, సురేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు విద్యార్థులు ఉద్యమించాలి : ఏబీఎస్ఎఫ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనాఉందని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద ప్రమీల నరేష్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో ఏబీఎస్ ఎఫ్ కేయూ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించగా నరేష్ ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ వాటాలు, హక్కులకోసం పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించి విద్యార్థులకు అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రతీ విద్యార్థి ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక విధానాలకు వ్య తిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదన్నారు.పూలే,అంబేద్కర్, కాన్షీరాంఆశయాలు సాధించడానికి ఏబీఎస్ఎఫ్ ముందుంటుందన్నారు. యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. త్వరలో ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నూతన కమిటీలను ప్రకటిస్తారని జిల్లా అధ్యక్షులు మంద ప్రమీల నరేష్ తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కేయూ సంఘం ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీకృష్ణ, ఉపాధ్యక్షులు సింగరపు అరుణ్, నరేందర్, చంటి, సందీప్, కిరణ్, సురేష్, కళ్యాణి, శిరీష, నవ్య, రజిని, నిత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం హన్మకొండలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి మంద శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తమ సమస్యల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు బాగా అధికంగా ఉన్నాయని అధికారులు ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలంటే అది విద్యార్థుల ఉద్యమాలతో సాధ్యమన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం మాదిరిగానే విద్య రంగానికి అతి తక్కువ నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడడం లేదన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలు తప్పవని ఈ సందర్భంగారాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ హతిరాం, అనూష, ఉదయ్, ఇస్మాయిల్, జస్వంత్ ,సందీప్ రాకేష్ ,పవన్ ,కళ్యాణ్ గణేష్, నాగేందర్ రాజ్ కుమార్ ,వినయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫ్లెక్సీ, హోర్డింగ్‌లను తొలగించాలి



నవతెలంగాణ-సుబేదారి

నగరంలో ఏర్పాటు చేసినటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫ్లెక్సీలను హోర్డింగ్‌లను తొలగించాలని సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తాకు వినతిపత్రం అందజేయడం జరిగిందని జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను నగరంలో జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసుకొని ప్రచారం చేసుకుంటున్నారు అని అన్నారు. దీనివలన ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు చేరే అవకాశం తక్కువ ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత శాతం వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు ప్రభుత్వ విద్యా సంస్థల పెక్సీలను హోర్డింగ్ లు పెట్టడం లేదన్నారు. నగరంలో కొన్ని ప్రైవేటు కార్పొరేట్ కాలేజీలు ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా వీచ్చలవిడిగా ఫ్లెక్సీ హోర్డింగ్ ఏర్పాటు చేసుకొని ప్రచారం చేసుకుంటున్నారు అన్నారు. ఈ విషయంపై వెంటనే జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే ఫ్లెక్సీలను హోర్డింగ్ లను తొలగించాలన్నారు లేదంటే హనుమకొండ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఈ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, ఉదయ్, జస్వంత్, సందీప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బాధ్యతాయుతంగా పనిచేస్తాం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి విద్యార్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాధ్యతయుతంగా పని చేయాలని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జి గోట్టిముక్కల రమాకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంకత పాలనకు ప్రజలు చరమగీతం పాడిన విధంగానే దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలన్నారు. రాబోయే పార్లమెంటే ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ అధిక స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకోవద్దామని దానికోసం విద్యార్థులు యూత్ కాంగ్రెస్ నాయకులు కషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల కార్తీక్, రాష్ట్ర యూత్ సెక్రటరీ పల్లె రాహుల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమా వినయ్ కుమార్, రంగు సుదీర్, రాంకిగౌడ్, పరిణామ్ అరుణ్ రెడ్డి ,సేవాగ్ జన్ను పృథ్వి, కేయూ అధ్యక్షుడు పాషా, ఇంచార్జి ప్రేమ్ సుందర్ ,కేయూ నాయకులు కుమార్, రమేష్, టోని, పవన్ కళ్యాణ్, సతీష్, జగన్, ప్రశాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి : ఇంచార్జీ కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్ల పై నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఇన్‌చార్జి కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ల వారిగా బిల్ కలెక్టర్‌ల వసూళ్ల పురోగతిని ఇన్‌చార్జి కమీషనర్ సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి బిల్‌కలెక్టర్‌కు రోజు వారి వసూళ్ల లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు అందజేయాలని, రాబోవు 10 రోజులు పన్ను వసూళ్లకు అత్యంత కీలకం అని అధికారులు, సిబ్బంది బాధ్యత గా వసూళ్ల జరపాలని, బకాయిలు ఉన్న 100 మంది జాబితా తయారు చేసుకొని వసూళ్లు చేయాలని, ప్రతి రోజూ పన్ను వసూళ్లపై సమీక్షించడం జరుగు తుందని, వసూళ్ల సంబంధ రిపోర్ట్ ప్రతి నిత్యం అందజేయాలని, పన్నులు చెల్లించని ప్రభుత్వ ఆస్తులకు రెడ్ నోటీసులు జారీ చేయాలని, ప్రతి బిల్ కలెక్టర్ ప్రతి రోజు రూ.10-15 లక్షలు వసూళ్లు సాధిస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చునని అన్నారు.

మొత్తం పన్ను వసూళ్ల లక్ష్యం రూ. 102 కోట్ల 55 లక్షలు కాగా ఇప్పటి వరకు రూ. 51 కోట్ల 68 లక్షల వసూళ్లు సాధించామని, బకాయి ఉన్న లక్ష్యాన్ని సాధిస్తామని ఇంచార్జి కమీషనర్ ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్లు అనిసుర్ రషీద్,రవీందర్ యాదవ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్,ఆర్ ఓ లు యుసు ఫోద్దిన్ సుదర్శన్ షహాజాది బేగం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

13న సీపీఎం నేత రౌతు మనోహర్ వర్ధంతి

నవతెలంగాణ-ఎస్టీవోస్ కాలనీ

ఈనెల 13న పరకాల వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న రైతు మనోహర్ స్థూపం వద్ద సీపీఎం నాయకులు రౌతు మనోహర్ మూడవ వర్ధంతి సభను ప్రజలు జయప్రదం చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు సోమవారం డి.తిరుపతి కోరారు. కమ్యూనిస్టు పార్టీ యోధునిగా భూమికోసం, భుక్తి కోసం, అట్టడుగు ప్రజానికం కోసం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు మనోహర్ అన్నారు. ఆయన జీవితాంతం పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలన్నారు.

ఈనెల16న దేశవ్యాప్త గ్రామీణబంద్ జయప్రదం చేయండి



నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 16న దేశ వ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు, ప్ర జా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు కోరారు. సోమవారం పట్టణంలోని ఎంసీపీఐ(యు) కార్యాలయంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కు మారస్వామి, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్న కేశవులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు పంజాల రమేష్, భూక్య సమ్మయ్య, గోనె యువరాజ్, ఎలకంటి రాజేందర్, నాగెల్లి కొమురయ్య మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. దేశ సంపదను ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ మిత్రులైన ఆధానీ, అంబానీలకు కారు చౌకగా అప్పచెప్పాడని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వినాశకరమైన నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకు వచ్చాడన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి గ్రామీణ పేదల జీవితాలను ఆగం చేశాడని ఈ విధానాల వల్ల వస్తున్న ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి మత విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని దుయ్యపట్టారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి అధికారం లోకి రావడానికి మత రాజకీయాలకు మోడి నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం తెరలేపడన్నారు.

ఈ క్రమంలో రైతు,ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల16న చేపట్టనున్న గ్రామీణ బంద్‌లో రైతులు, కార్మికులు, వ్యసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొనతీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కే.రవి, అనంతగిరి రవి, ఎండీ. మసూక్, ఎం.గోవర్ధనచారి, సదానందం, భీమగని మల్లయ్య, సాంబయ్య, రాజు, కుమార స్వామి, నర్సింహరాములు గణేష్, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీసీఆర్‌పీఏ- 2024 డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ క్లస్టర్ రిసోర్సు పర్సన్స్ అసోసియేషన్-2024 డైరీని హనుమకొండ డీఈవో ఎండి. అబ్దుల్‌హై చేతులమీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ పాంశాల విద్యా కార్యక్రమాల విజయవంతానికి సిఆర్పిలు, సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల కృషి అభినందనీయమన్నారు. టిసిఆర్పిఏ జిల్లా అధ్యక్షులు గోవిందు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హన్మకొండ జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, సీఎంఓరాధ,ఏఎస్ఓ విజయ్ కుమార్, ఏపీఓ వినయ్ కుమార్, టిసిఆర్‌పి రాష్ట్ర ముఖ్య సలహాదారు, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, డిఎల్ఎంటి రఘు, శ్రీకాంత్, డిపిఓ కార్యాలయ సిబ్బంది సిఓ క్రాంతికుమార్, టీపీ రాజు, సిఆర్పి రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

రేపటిలోగా ఈవీఎంల మొదటి దశ తనిఖీ పూర్తి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల సంఘం నిర్ణయించిన గడువులోగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను సోమవారం కలెక్టర్ సీఈఓ కార్యాలయం ఈవీఎం కన్సల్టెంట్ ఏ.ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంలకు సంబంధించి 3785లలో ఇప్పటివరకు 3127 ఎఫ్ఎల్‌సి పూర్తి చేయడం జరిగిందని, మిగతా ఈవీఎంలను ఈనెల14లోపు తనిఖీ పూర్తి చేస్తామని చెప్పారు.10 మంది ఇంజనీర్లు సుమారు 150 మంది సిబ్బందితో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక కలెక్టర్ సుహాసిని, టిఆర్ఎస్ ప్రతినిధి రావెల రవి, బిజెపి ప్రతినిధి విజయభాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రతినిధి ప్రవీణ్, టిడిపి ప్రతినిధి అజయ్, జనగామ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన దేవాలయ భూమిని కాపాడాలి : సీపీఎం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అన్యక్రాంతమైన భూమిని రక్షించాలని ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని సీపీఎం నాయకులు గోడిశాల వెంకన్న గ్రీవెన్స్ సెల్‌లో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోడిశాల వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం మండలంలోని తాళ్లపూసపెల్లి గ్రామంలో గత కొన్ని ఏళ్ల నుండి దేవాలయ భూమికి సంబంధించిన సర్వేనెంబర్ 384లో నాలుగు ఎకరాల 9 గుంటల భూమిని ఆలయ పూజారి అక్రమించుకొని చుట్టూ ఫెన్సింగ్ చేయడం వల్ల గుడికి వెళ్లే భక్తులకు ఇబ్బందికరంగా మారిందన్నారు.తక్షణమే అక్రమణకు గురైన ఆలయ భూమిపై విచారణ జరిపించి గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా తాళ్లపూసపెళ్ళిలోని పెద్దచెరువు శిఖం భూములు అన్యక్రాంతానికి గురైనవని, ఈ భూముల్లో బావులు తవ్వి ఊరు పెద్ద చెరువును పూడ్చేస్తున్నారని దీనిపైన కూడా సర్వే నిర్వహించి చెరువు శిఖం భూములు అన్యకాంతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

వృత్తి నైపుణ్యాలతో మహిళల అభివృద్ధి

- నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్



నవతెలంగాణ-పెద్దవంగర

వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారని నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, తొర్రూరు ప్రాజెక్ట్ సీడీపీఓ హైమవతి, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల కోఆర్డినేటర్ మాలతీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మిల్లెట్ తయారీ కేంద్రాన్ని లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈవో తల్లూరి లతతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడడానికి నాబార్డ్ అన్ని విధాల చేయూతను అందిస్తుందన్నారు. సీఈఓ తల్లూరి లత మాట్లాడుతూ మిల్లెట్ ఆహార ఉత్పత్తుల తయారీకి నాబార్డ్ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. లక్ష్యం సంస్థ ఆధ్వర్యంలో మిల్లెట్ తయారీపై మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు, చిన్న వంగర, పెద్దవంగర, ఉప్పెరగూడెం గ్రామాల 90 మంది మహిళలను శిక్షణకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్యం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ తల్లూరి శంకర్, రిసోర్స్ పర్సన్ స్వరూప, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత రెడ్డి, సీసీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు డబుల్ ఇండ్లు అందేలా చేస్తాం

- మాజీ పీఎసీఎస్ చైర్మన్ రావుల రాంరెడ్డి



నవతెలంగాణ-చిన్నగూడూరు

నిరుపేదలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ పీఎసీఎస్ చైర్మన్ రావుల రాంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో కొందరు వ్యక్తులు మీడియా ముసుగులో ఉంటు నాపైసోషల్ మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం చేయడం సరి కాదని మండిపడ్డారు. గత ప్రభుత్వ బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుల నుండి రూ.లక్ష 70 వేలు వసూలు చేశారని ఇంత వరకు కూడ ఇండ్లు పంపిణీ చేయలేదని వాళ్ళ సమస్యల పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని బాధితులు నాతో చెప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాలను సారంగానే నీరు పేదలను గుర్తించి ఉచితంగానే ఇండ్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నగేష్ గౌడ్, నాయకులు శ్రీను, జీవన్, శ్రీను, ఆదాం, జహంగీర్ పాషా, వెంకన్న, శేఖర్, రవి, రావన్న, వెంకన్న ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలైన సంఘటన సోమవారం మండలంలోని విసునూరులో చోటుచేసుకుంది. విసునూరు ఎంపీటీసీ మాటూరి యాకయ్య, స్థానికులు బాలగాని నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ముసునూరు గ్రామానికి చెందిన బాలగాని బిక్షపతి వృత్తి రీత్యా తాటిచెట్టు ఎక్కేందుకు వెళ్లాడని, ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి క్రింద పడటంతో పక్కటెముకలతో పాటు చెయ్యి విరిగిందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించామన్నారు. గాయాలైన బిక్షపతి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.

మూడు విప్లవ సంస్థల ఐక్యత జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

భారతదేశంలో పీడిత ప్రజలను విముక్తి చేయాలనే లక్ష్యంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ పీసీసీ, సీపీఐ ఎంఎల్ రివల్యూషనరీ ఇన్షేటివ్ పార్టీల ఐక్యత మహాసభలకు ప్రజల పెద్ద ఎత్తున హాజరుకావాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి మలుకూరి జగన్న అన్నారు. మండల కేంద్రంలో జాతీయ మహాసభల పోస్టర్స్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు విప్లవ సంస్థలు ప్రజల ప్రయోజనాల కోసం ఐక్యమవుతున్నాయని, మార్చి 3న జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. మోడీ సర్కార్ అబద్దాలతో రాజ్యమేలుతూ ధనికుల్ని మరింత ధనికులుగా పేదలను మరింత పేదలుగా చేస్తున్న విధానాలపై పోరాడాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోతే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కే.భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, డివిజన్ నాయకులు ఆవుల కట్టయ్య, ఉమ్మగాని సత్యం, ఈరెల్లి మల్లేష్‌తో పాటు రాపాక శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



సర్పంచులకు ఘన సన్మానం

నవతెలంగాణ-కొడకండ్ల

సర్పంచుల పదవీకాలం ముగియడంతో మండలంలోని 21 జీపీ సర్పంచులను జెడ్పీటీసీ సత్తెమ్మ, ఎంపీపీ జ్యోతి సోమవారం ఘనంగా శాల్వాలతో సన్మానించారు. ఐదు సంవత్సరాలు తాము మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల కోసం కృషి చేయాలని కోరారు.

తాతయ్య జ్ఞాపకార్థం బెంచీల బహుకరణ

మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన నూనె ముంతల బాలరాజు గౌడ్ అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందగా ఆయన పెద్ద మనవడు రావుల సత్యనారాయణ తన తాత గారి జ్ఞాపకార్థం గ్రామానికి 12 బెంచ్‌లను బహుకరణ చేశారు. గ్రామస్తులంతా ఆయన అభినందించారు. సామాజిక సేవ చేయడం ఎంతో గర్వకారణం అని మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన ప్రశంసించారు.

సొసైటీ అవినీతి పై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని రైతు సహకార సంఘంలో జరిగిన 54 లక్షల రూపాయల అవినీతి గురించి గత వారం రోజుల క్రితం డీసీఓ, జిల్లా కలెక్టర్‌కు సొసైటీ డైరెక్టర్లు వారికి వచ్చిన నోటీసులు దృష్టిలో పెట్టుకొని ఫిర్యాదు చేయడం జరిగింది. సొసైటీ చైర్మన్‌గా గత నాలుగు సంవత్సరాల నుండి మూల మధుకర్ రెడ్డి పాలక వర్గం సభ్యులని మభ్యపెడుతూ రైతులకి సేవ చేయాల్సిన సొసైటీని అడ్డం పెట్టుకొని రైతులకు చెందాల్సిన సబ్సిడీ డబ్బులను సొంతంగా వాడుకుంటూ అవినీతికి పాల్పడడం దౌర్భాగ్యం అని సొసైటీ డైరెక్టర్లు అన్నారు. ఇంకా సుమారు 30 నుండి 40 లక్షల వరకు సొసైటీలో జరిగిన అవకతవకలు బయటకు తీయాలని న్యాయ విచారణ చేసి అవినీతికి పాల్పడిన చైర్మన్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బయ్యారం-1 సొసైటీ డైరెక్టర్ బండారు మల్లయ్య, వెంకట్రాంపురం సొసైటీ డైరెక్టర్ కసనబోయిన శ్రీనివాస్, ఉప్పలపాడు సొసైటీ డైరెక్టర్ గాదుదుల కేతమల్లు, జగత్రావ్ పేట సొసైటీ డైరెక్టర్ జులకంటి సీతారామ్ రెడ్డి, రామచంద్రాపురం సొసైటీ డైరెక్టర్ నద్దునూరి యశోద తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి





నవతెలంగాణ-మహబూబాబాద్

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్లు సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీషకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ వడ్లకొండ ఉపేంద్ర మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా, కనీస వేతనాలు నిర్ణయించకుండా శ్రమ దోపిడికి పాల్పడుతుందని విమర్శించారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, ఇతర డిమాండ్‌లను అమలు చేయాలని 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని ఆశాలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పోతుగంటి మల్లయ్య ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు శిరసాని కాలేశ్వరి, కొప్పెర సుజిత, దుండ్ర నిర్మల, వెంపటి జ్యోతి, దుండి హేమలత, భూక్య రసూల్ బి, గుగులోత్ సరస్వతి, గార ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి : పాలడుగు భాస్కర్

గార్ల : మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో నూతన విప్లవాన్ని తీసుకువచ్చేందుకు డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఆహార ధాన్యాల పంటతో పాటు వ్యాపార పంటలను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులలో కొలతలు లేకుండా కేరళ రాష్ట్ర తరహాలో 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సమస్యల పరిష్కారం కోసం సంఘాలు పెట్టే విధానాన్ని బిజెపి రద్దు చేయడం దారుణం మండి పడ్డారు. జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేసి తక్షణమే అమలు చేయాలన్నారు. దేశ వ్యాప్త సమ్మెకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు తెలపడం జరిగిందని, అఖిల భారత రైతు సంఘాలు,కార్మిక సంఘాల పిలుపు మేరకు జరగనున్న సమ్మె,గ్రామీణ బంద్‌లో కార్మికులు, కర్షకులు,సాధారణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ సంఘాల నాయకులు బండ్ల అప్పిరెడ్డి, భూక్య హరి, మౌలానా, జడ శ్రీను, లల్లు, నాగరాజు, మల్లయ్య, ప్రవీణ్, సర్వర్, వీరాస్వామి, ఇస్తారి, బిక్షం, కార్మికులు తదితరులు ఉన్నారు.

జనగామ : దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ పట్టణ కార్యదర్శి రాగల్ల అంజయ్య, నాయకులు గంగరబోయిన మల్లేష్ రాజ్ పిలుపు నిచ్చారు. గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సోమవారం జనగామ పట్టణంలోని లేబర్ అడ్డ వద్ద వాల్ పోస్టర్, కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం భవన నిర్మాణ (సిఐటియు) కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిద సంవత్సరాల 10 నెలల కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కార్మికులకు మేలు చేసే కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా తీసుకువచ్చే ప్రయత్నం చేశారన్నారు. వాటి వల్ల యావత్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాదగిరి, కుమారు, సైదులు, శంకర్, మల్లేష్, పుష్ప, లక్ష్మి, వెంకటమ్మ, నరేష్, సందీప్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి :దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని సోమవారం రఘునాథ్‌పల్లి మండల ఆటో స్టాండ్ వద్ద కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మహేందర్ మాట్లాడుతూ అంగడి బజార్లో షాప్ టు షాప్ కరపత్రం పంపిణీ చేస్తూ అందరూ బంద్‌లో పాల్గొనాలని అన్ని రంగాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కడారి ఐలయ్య, కేవీపీఎస్ మండల నాయకులు సొగ సాంబరాజు, ఆటోకార్మికులు గడపక నరసయ్య, డేగల బాబు, అల్లిబిల్లి సుధాకర్, ఎడ్ల భాస్కర్, ఆరూరి జనార్ధన్, డేగల యాదగిరి, మాదారపు దావీద్, దుబ్బాక పరశురాములు, గొంగళ్ళ కృష్ణ, మేర బోయిన బిక్షపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ వర్కర్స్, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యంగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఏర్పడి ఈనెల 16న దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసులను అందించారు. అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో కాల పరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్ పరిశ్రమలకు వెంటనే కనీస వేతనం జీవోలు ప్రకటించి అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కోడెపాక యాకయ్య, గ్రామపంచాయతీ, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు గుర్రం లాజర్, ఆకుల శ్రీను, పిట్టల అశోక్, గుర్రం ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి





నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రీవేన్స్ ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జామండ్లపల్లి గ్రామం చంద్రు తండాకు చెందిన అంగోతు లింగమ్మ తన తండ్రి మరణించి 15 సంవత్సరాలు అయిందని తహసిల్దార్ కార్యాలయం నుండి మరణ ధ్రువీకరణ పత్రం కోసం, మల్యాల గ్రామ రేగడి తండాకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన గణేష్ అర్హతకు తగిన ఉద్యోగాన్ని ఇప్పించాలని, బయ్యారం మండలం కోటగడ్డ గ్రామానికి చెందిన నల్లబెల్లి శ్రీనివాస్ తన మృతి చెందిన గేదె ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పించాలని, గూడూరు మండలం చిన్న ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కమల గత ప్రభుత్వంలో తనకు గృహలక్ష్మీ పథకం కింద ఇల్లు మంజూరు కాగా కొంత పనిని చేపట్టినానని అట్టి నిర్మాణానికి ఇప్పుడు ఇందిరమ్మ ఇంటిగా సాంక్షన్ చేసి తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. గ్రీవెన్స్‌లో వచ్చిన (114) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సీఈఓ రమాదేవీ, సిపిఓ సుబ్బారావు ఇతర జిల్లాఅధికారులు, మండలాధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : వివిధ సమస్యలను పరిష్కారం కోరుతూ జిల్లా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించి పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ఆయన అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. తన పక్క భూమిలో నిబంధనలకు విరుద్ధంగా సెల్‌టవర్‌ను నిర్మిస్తున్నారని, సెల్ టవర్ నిర్మాణం పనులను వెంటనే నిలిపివేయాలని జనగాం మండలం చిటకోడూరు గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి అనే వ్యక్తి దరఖాస్తు చేశారు. స్టేషన్ఘన్పూర్ మండలం ఇప్పావు ఇప్పగూడెం గ్రామ పరిధిలో ఈనెల 21 నుండి 24 వరకు చింత గట్టు సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతుందని, అట్టి జాతరలో కాలక్షేపం నిమిత్తం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జనగామ జిల్లా ప్రతినిధులు కోరారు. స్టేషన్ఘన్పూర్ మండలం ఉప్పుగల్లు గ్రామ శివారులో గల తమ భూమిలో తమ తెలియకుండానే తమ అనుమతి లేకుండానే వేరే వారు బోరు వేశారని విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని స్టేషన్ ఘన్పూర్ మండలము నమిలిగొండ గ్రామానికి చెందిన గుంటి గట్టయ్య భార్య రాజమ్మ విజ్ఞప్తి చేశారు. 20 సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు చచ్చుపడ్డాయని అధికారులు విచారణ జరిపి తనకు వికలాంగుల సదరం సర్టిఫికెట్ ఇప్పించాలని లింగాల గణపురం మండలం వడిచర్ల గ్రామానికి చెందిన జక్కు రవీందరు విజ్ఞప్తి చేశారు. తాను ఇప్పటికే రెండు పర్యాయాలు రైతుబంధు తీసుకున్నప్పటికీ తన పట్టా భూమిని అక్రమంగా ఇతరుల పేరు మీద మార్పిడి చేశారని భూమి అక్రమ మార్పిడిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన దేశ గాని సోమయ్య అధికారులను కోరారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ మొగులప్ప, జడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఈవో వినోద్ కుమార్, డీఈవో రాము తదితరులు పాల్గొన్నారు.

మానుకోట మున్సిపాలిటీలో తిరుగుబాటు

- వైస్ చైర్మన్ ఫరీద్‌పై అవిశ్వాసం
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు వినతి
- 29 మంది సంతకాలు 18 మంది హాజరు
- రాజకీయాలకతీతంగా అవిశ్వాసం





నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ ఏకపక్ష నిర్ణయాలు ఒంటెద్దు పోకడలోపై విసిగి వేసారిన మున్సిపల్ మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి నిర్ణయించారు. రాజకీయాలకతీతంగ టిఆర్ఎస్ కౌన్సిలర్ సీనియర్ నాయకులు మారినేని వెంకన్న నేతృత్వంలో కదిలిన కౌన్సిలర్లు సోమవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు అవిశ్వాసం వినతి పత్రం అందజేశారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 36 మంది కౌన్సిలర్ ఉండగా వైస్ చైర్మన్ ఫరీద్‌కు వ్యతిరేకంగా మార్నేని వెంకన్నకు అనుకూలంగా 29 మంది సంతకాలు చేయగా 18 మంది కౌన్సిలర్లు కలెక్టర్ ముందు హాజరయ్యారు. వివరాల ప్రకారం గత నాలుగు సంవత్సరాల క్రితం మహబూబాబాద్ మున్సిపాలిటీలో 36 మంది కౌన్సిలర్ ఉండగా గత నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ 21 కౌన్సిలర్లను గెలిపించుకుంది. సీపీఎం రెండు, సీపీఐ రెండు గెలుచుకోగా ముగ్గురు ఇండిపెండెంట్‌లు గెలవగా 11 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలుపొందారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నుంచి డాక్టర్ పాల్వయ్ రామ్మోహన్ రెడ్డి చైర్మన్‌గా, ఎండి ఫరీద్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆ రోజే మెజార్టీ కౌన్సిలర్లు మారినేని వెంకన్నను వైస్ చైర్మన్ చేయాలని కౌన్సిలర్లు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ అప్పటి ప్రజా ప్రతినిధి తన అనుమశిష్యుడైన ఫరీద్‌కు వైస్ చైర్మన్ కట్టబెట్టారు. మారుతున్న రాజకీయ పరిణామాలు నేపథ్యంలో ఇటీవల ఎన్నికలు జరగడం టిఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ గెలుపొందడం కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది. ఇంతకాలం ఖరీదు ఏకపక్ష నిర్ణయాలతో విసిగి వేసారిన కౌన్సిలర్లు అవిశ్వాసం వైపు మొగ్గు చూపారు. ఒకానొక దశలో చైర్మన్ వైస్‌చైర్మన్‌కు ఇద్దరికీ అవిశ్వాస తీర్మానం పెట్టాలని ప్రయత్నించినప్పటికీ మెజార్టీ కౌన్సిలర్లు చైర్మన్ రామ్మోహన్ రెడ్డి వైపు వైస్‌చైర్మన్‌గామార్నేని వెంకన్నవైపు మొగ్గు చూపారు. ఈ క్రమంలో పార్టీలకు అతీతంగా టిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం ఆధ్వర్యంలో 29 మంది సంతకాలు చేసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ త్వరలో తేదీ నిర్ణయించి అవిశ్వాసానికి రంగం సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ కౌన్సిలర్ మారినేని వెంకన్న సిపిఎం కౌన్సిలర్, ఫ్లోర్‌లీడర్ సువర్ణపు సోమయ్య కౌన్సిలర్‌లు ఎడ్ల వేణుమాధవ్, దాసరి హర్షిక రాజేష్ మాట్లాడారు. మానుకోట పట్టణ ప్రజలు వైస్ చైర్మన్ ఫరీదు వేధింపులకు తాళలేక తమకు వచ్చి మొరపెట్టుకోవటంతోనే అవిశ్వాసానికి వెళ్లినట్లు తెలిపారు. తమకు ఓటేసి గెలిపించిన మానుకోట ప్రజలు ప్రతినిత్యం వచ్చి వైస్ చైర్మన్ గద్దె దింపాలని డిమాండ్ చేశారని తెలిపారు. ఈ క్రమంలో త్వరలో జరిగే అవిశ్వాస సమావేశంలో వైస్ చైర్మన్ తొలగిస్తామని తెలిపారు. అవిశ్వాస తీర్మానం వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం కౌన్సిలర్లు సువర్ణ సోమయ్య, బానోత్ పద్మ, కౌన్సిలర్లు బత్తుల సరస్వతీ జాటోతు సుజాత ఎస్ కే ఫరీదా, ఆర్ఎంపుల విజయ, డ్వాగర్ స్వాతి మాదినేని శ్రీదేవి, భూక్య సునీత, పట్టం జోష్నా, దాసరి హర్షిక, మారినేని వెంకన్న, ఎండి సలీం,యెడ్ల వేణు, బుజ్జి వెంకన్న, భూక్య శ్రీను, తాళ్లపల్లి జగన్, భాను హరి సింగ్, కో-ఆప్షన్ సభ్యులునిమ్మల శ్రీనివాస్ ఉన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

- నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని కర్కాల గ్రామాభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో దుర్గామాత నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అనంతరం అమ్మ వారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గమ్మ ఆశిశులు మీ గ్రామంపై ఎల్లవేళలా ఉండాలని గ్రామ అభి వృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తానని, గ్రామంలో అందరూ కలిసికట్టుగా పని చేసి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని,ఎవరికి ఏ కష్టం వచ్చినా కాపాడుకుంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండలాధ్యక్షులు సుంచు సంతోష్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, పెదగని సోమయ్య, టౌన్ అధ్యక్షులు సోమా రాజశేఖర్, గ్రామాధ్యక్షులు వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మండల, గ్రామ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులందరికీ గృహలక్ష్మి ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-మరిపెడ

వర్కింగ్ జర్నలిస్టులందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వృత్తిపరంగా జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గంధసిరి రవి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ విశ్రాంతి భవనంలో గంధసిరి రవినీ, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారంచేసుకుంటామన్నారు. మరిపెడలో కొంతమంది జర్నలిస్టులకు ఇల్లు ఇచ్చిన మాట వాస్తవం కానీ, ఇంకా కొంత మంది సీనియర్లకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సహకారంతో జర్నలిస్టుల సమస్యలుపరిష్కరించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మండలాధ్యక్షులు ఎస్‌కే సత్తార్ పాషా, అధ్యక్షత వహించగా, జిల్లా సహాయ కార్యదర్శి జిన్నా లచ్చయ్య, గౌరవ సలహాదారులు శ్రీరంగం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కె అత్తర్ పాషా, వంకాయలపాటి తిరుమలరావు, మండల ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్, మండల ఉపాధ్యక్షులు పోతుల గోవర్ధన్, పసునూటి వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు రేఖఅశోక్, శన్వాస్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ మండలాధ్యక్ష కార్యదర్శులు బోడ శ్రీనివాస్ నాయక్, భూక్య తిరుపతి నాయక్, ప్రవీణ్ నాయక్, జర్నలిస్టులు బోడ పట్ల వెంకన్న, ఉప్పలయ్య, శ్రీ కుమార్, తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసగించడానికి దొంగ నాటకాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ ప్రజలు నేను ఏది చెబితే అది ఉంటారని దొంగ నాటకాలతో ప్రజల ముందుకు వస్తున్న కెసిఆర్‌ను నమ్మొద్దని రాష్ట్ర కిసాన్ మోర్చా కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు జిల్లెల్ల దయాకర్ రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏలడానికి 10 సంవత్సరాలు అధికారం ఇచ్చినప్పటికీ రాష్ట్రాన్ని అధోగాతి పట్టించి నియంత పాలన కొనసాగించి ప్రజలను ఏడు లక్షల అప్పుల్లో కూర ద్రోలిన నియంత ఇప్పుడు మరలా ప్రజలు నేను ఏమి చెబితే అది వింటారని ధ్యాసతో వచ్చే ఎంపీ ఎలక్షన్లో మళ్లీ పట్టుకోవాలనే ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ కృష్ణా జలాల విషయం ముందుకు తీసుకొస్తున్నాడని కృష్ణా జలాలను ఏపీకి తరలించడానికి ఆయన పరిపాలించిన అప్పుడే జీవో విడుదల చేసిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. మొన్నటికి మొన్న ఆంధ్ర రాష్ట్రం కృష్ణ జలాల డ్యాములపై పోలీసులను పెట్టినప్పటికీ నోరు పెద్ద పని ఈ పెద్దమనిషి ఏదో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలలకే జలాలను తరలిస్తున్నారని నంగనాచి మాటలతో ఇక్కడి ప్రజలను మోసం చేయడానికి ముందుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలలకే రెండు హామీలు అమలు పరుస్తూ ఇంకొక రెండు హామీలను ఈ నెలలో అమలుపరచడానికి సన్నద్ధమవుతుందన్నారు. అలాగే మిగతా రెండు హామీలను కూడా 15 రోజులు నెల రోజుల లోపల హామీలు అమలు చేయడానికి చిత్తశుద్ధితో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇలాంటి దొంగ చాటు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇక్కడ ప్రజలు మేల్కొని రానున్న ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి 17 సీట్లకు గాను 17 సీట్లు గెలిపించి కేంద్రంలో అధికారం చేపట్టే విధంగా ఇక్కడి కార్యకర్తలు ప్రజలు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి నాయకులు నూకల బాల్రెడ్డి, ఈదులకంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరరావు, మోహన్ రావుల ఇంటి ముందు వంట వార్పు చేపడతాం

- సీపీఎం మండల కార్యదర్శి నరేందర్

నవతెలంగాణ-జనగామ

ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన పేదలకు భూమి అప్పగించకపోతే అల్లాడి ఈశ్వరరావు, మోహన్ రావుల ఇంటి ముందువంటావార్పు చేసి నిరసన చేపడతామని సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ హెచ్చరించారు. సర్వే నెంబర్ 400, 401లో పేదలకు ప్లాట్లు అమ్మిన మోహన్ రావు, ఈశ్వర్ రావులు వారికి భూమి అప్పగించకుండా మోసం చేయడానికి నిరసనగా పట్టి స్థలంలో చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది.ఈ నిరసన కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి నరేందర్ సంఘీభావం తెలిపి అట్టి స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ పేదలకు ప్లాట్ల భూమి అమ్మి వారిని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.ఇళ్ల స్థలాలు అమ్మిన మోహన్‌రావు, ఈశ్వర్ రావులపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2001 సంవత్సరంలో ఈసర్వే నెంబర్లలో ప్లాట్లు చేసి హమాలి, రిక్షా, దడువాయి, గుమస్తా, భవననిర్మాణ కార్మికులకు సదరు ఇద్దరు వ్యక్తులు ప్లాట్లు అమేరన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్న ఇళ్ల స్థలాల భూమిని అప్పగించలేదన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన పేదలకు వెంటనే సదరు భూమిని అప్పగించాలని లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో వారిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు మంగ బీరయ్య,మండల సర్వేయర్ రాణ ప్రతాప్, ప్లాట్లు కొనుగోలు చేసిన పేదలు సానిక బిక్షపతి, మంగ సిద్ధి రాములు,నోముల శ్రీశైలం, గొరిగే మధు,ఎర్రం వెంకన్న, ఏగుర్ల మీనయ్య, మార్క సంతోష్, మరాఠీ చంద్రయ్య మంగ శంకర్, గొరిగే రాజు, జెట్ట యాదగిరి, వెంకట రెడ్డి, నందరాజు, కానుగంటి కవిత, నకిర్త మంగ, కర్రె యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- నాబర్డ్ ఎజిఏం చంద్రశేఖర్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండల కేంద్రంలోని చింతలపెల్లి గ్రామంలో నాబార్డ్ సహకారంతో చేయుత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌జి మహిళా సంఘాల సభ్యులకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు సొంత ఉపాధి కోసం ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 15 రోజుల పాటు మహిళలు క్రమశిక్షణతో శిక్షణ పొందాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చేయూత స్వచ్ఛందసేవా సంస్థ సెక్రెటరీ రమేష్‌ని అభినందించారు.స్వచ్ఛందసేవాసంస్థ నాబార్డు పరిధిలో ఎన్నో ప్రాజెక్టులను చేయాలన్నారు. ఈసంస్థకునాబార్డ్ ఎల్లవేళలా అండ దండలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును మా సంస్థకు ఇచ్చినందుకు నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎక్కువ మంది మహిళలు ఈ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర డైరెక్టర్ శ్రీదేవి, రాష్ట్ర కోఆర్డినేటర్ భాస్కర చారి, సంస్థ ప్రతినిధులు రాజేష్, సురేష్, మహేష్, నాగరాజు,సందీప్, మురళి, రాజేందర్, స్వాతి, హరిప్రు, మమత, మౌనిక, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



ఈ నెల 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేసి బీజేపీ మతతత్వ విధానాలను తిప్పి కొట్టాలని ఎస్‌ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు పిలుపునిచ్చారు. సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు, కేవీపీఎస్ మహదేవ్‌పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ చంద్రయ్య మాట్లాడారు.

అంబులెన్స్‌లో టెక్నాలజీపై అవగాహన

నవతెలంగాణ-మహాముత్తారం



మండలంలోని ఆశ కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు అప్పుడే పుట్టిన పిల్లల నుంచి మూ డేండ్ల వయసు గల వారికి అంబు లెన్స్ లోని అత్యాధునిక టెక్నాలజీపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ అవగాహన కల్పించారు. 108 సర్వీస్, 102 సర్వీస్ కూడా అదేవిధంగా ఎఫ్‌హెచ్ఎస్ (పార్థివ వాహనం) సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవేర్నెస్ డెమో ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రాజు, పైలట్, రాజశేఖర్, సంపత్, ఆశ, ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్ సందీప్ పాల్గొన్నారు.

నేడు మేడిగడ్డకు ముఖ్యమంత్రి రాక

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు రానున్నారు. సోమవారం సీఎం ఓ కార్యాలయం నుండి అధికారిక ప్రకటన చేశారు. హైదరాబాద్ నుండి ఉదయం 9:30 గంటలకు ప్రత్యేక బస్సులలో బయలుదేరి భువనగిరి, ఆలేరు, జనగాం, హనంకొండ, పరకాల, భూపాలపల్లి, కాటారం మీదుగా మహదేవపూర్ మండలం మేడిగడ్డకు మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుంటారు.2 గంటల నుండి 3 గంటల వరకు గంటల సమయంలో మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలిస్తారు.3 గంటల నుండి 4 గంటల వరకు ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. 4 నుండి 5 గంటల వరకు అంటే గంట సమయం బ్యారేజీ నిర్మాణం అవకతవకలపై మాట్లాడనున్నారు. అనంతరం హైదరాబాదుకు బయలుదేరి రాత్రి 8:30 కు చేరుకుంటారు. కాగా సోమవారం జిల్లా కలెక్టర్ బవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తోపాటు ఆయా శాఖల జిల్లా అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రయోగాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలి

జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విద్యార్థుల్లో ప్రయోగాల పట్ల ఆసక్తిని పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాం కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి ఆధ్వర్యంలో "జిల్లా స్థాయి జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ దినోత్సవ సంబరాల సందర్భంగా పెయింటింగ్, పద్యాలు, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వ హించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాంకుమార్, రిటైర్డ్ అడి షనల్ కలెక్టర్ పోరిక మోహన్‌లాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి జ్యూరీలుగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి,రాచర్ల శీను, పసుల శంకర్, పద్మ, కమల, వెంకటేశ్వర్లు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవనాయక్, భూపాలపల్లి గెజిటెడ్ హెడ్ మాస్టర్ లక్ష్మీ ప్రసన్న , బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'లింగమల్ల' సేవలు అభినందనీయం

ప్రతి ఒక్కరూ టి-పోర్ వినియోగించాలి

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొపెసర్ వాసర్ల నతాని యేలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఏఈడబ్ల్యూఎస్ (అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ) వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్, జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి సామాజిక సేవలు అభినందనీయమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొపెసర్ వాసర్ల నతాని యేలు అన్నారు. ఆదివారం సొసైటీ కాళేశ్వరం జోనల్ యువత అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్ అధ్యక్షతన, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ కోఆర్డినేషన్‌లో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రామబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ యేలు, మల్హర్ మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు ముఖ్యఅతిథులు హాజరై రమాబాయి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ యేలు మాట్లాడారు లింగమల్ల దంపతులు సామాజికంగా చేస్తున్న సేవలు గొప్పవని అభినందించారు. సొసైటీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలు నిర్వహించడమే కాకుండా వారి జీవిత గ్రంథాలను ఉచితంగా పంపిణీ చేయడం,పేద విద్యార్థుల విద్యకు ఆర్థికంగా తోడ్పడటం గొప్ప విషయమన్నారు. కొయ్యూర్ లో రమాబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కుమార్‌యాదవ్, సుధాకర్‌లను అభినందించారు. ప్రతి ఒక్కరూ టైం, టాలెంట్, ట్రెజరు, టెక్నాలజి (టి-పోర్) వినియోసించడం అలవాటు చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్, ఎంపీపీ, కళాకారులను శాలువాలతో సొసైటీ సభ్యులు సన్మానించారు.

బిల్లులు ఇచ్చే వరకు జీపీ ట్రాక్టర్ ఇవ్వను..

జీపీలో రూ.2.31లక్షల బిల్లుల పెండింగ్

మాజీ సర్పంచ్ మమత నర్సయ్య ఆరోపణ


నవతెలంగాణ-మల్హర్‌రావు



2023-24 ఆర్థిక సంఘం నిధుల నుంచి గ్రామాభివద్ధి కోసం రూ.2.31లక్షల పలు రకాల అభివద్ధి పనులు 6నెలల క్రితం నిర్వహించి ఎంబీ రికార్డులు చేసి బిల్లులు ఇవ్వాలని మండల ఎంపీఓ విక్రమ్ కుమార్ కోరినా పట్టించుకోలేదని మండలంలోని చిన్నతూండ్ల మాజీ సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య ఆరోపించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జీపీ బిల్లుల కోసం ఎంపీడీఓ చుట్టూ తిరిగినా బిల్లలు చేయలేదని, బిల్లులు చేయడానికి రూ.30వేలు లంచం ఇస్తే పని చేస్తానని తీరా పదవి పోయేవరకూ బిల్లులు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే తన పెండింగ్ బిల్లులు ఇచ్చేంత వరకు గ్రామపంచాయతికి సంబంధించిన ట్రాక్టర్ తన ఇంటి వద్దే ఉంచుకుంటానని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా గ్రామ ప్రత్యేక అధికారి టోకెన్ నుంచి బిల్లులు చేయించాలని కోరారు.

ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మార్కండేయ జయంతి ఘనంగా జరిగాయి. సోమవారంజిల్లా కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలో పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గోనె భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో శాశ్వతమైన ఆనందాన్ని, మనశ్శాంతిని పొందాలంటే గొప్ప ఋషి మార్కండేయుడుని కూడా మనం హదయపూర్వకంగా ఆరాధించాలి అన్నారు. పద్మశాలీయులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. దేవాలయ నిర్మాణం కొరకు విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుసుమ కష్ణమోహన్, దాసరి సుదర్శన్, పాసికంటి శ్రీనివాస్, వల్స రవీందర్, సామల శ్రీనివాస్, మోర శంకరమూర్తి, వడ్డేపల్లి బ్రతుకయ్య, కూచన అశోక్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు 'సౌజన్య' ఎంపిక

నవతెలంగాణ-మహాముత్తారం

సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న పోటీలలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పాటల పోటీల్లో ములుగుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని చిర్ర సౌజన్య ప్రతిభ కనబరిచారు. ఈమె జిల్లాలోనే మొదటి బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు.విద్యార్థి జిల్లా విద్యాశాఖ అధికారి రాంకుమార్, రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ మోహన్‌లాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఘనంగా భక్తమార్కండేయ జయంతి

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్కూరి నరేందర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం స్థానికులకు పండ్లు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సామల రాజేందర్, సభ్యులు కొక్కుల రాములు, మాచర్ల సంజీవ్, చింతకింది సంపత్, చింతకింది దశరథం, ఖ్యాతం మార్కండేయ, నాగుల రమేష్, వెల్దండి సత్యనారాయణ, చింతల మహేందర్, చిప్ప విశ్వనాథం, లకుమ్ చంద్రమౌళి, ఈగ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొత్తపెల్లి రామ్‌చందర్, కార్యదర్శులు రామచంద్ర మూర్తి, చింతల మహేందర్ తెలి పారు. ఉపాధ్యక్షుడిగా కాట్రేవుల ఐలయ్య (ప్రజాపక్షం), ప్రధాన కార్య దర్శిగా చింతల మహేందం (నమస్తే తెలంగాణ) సహాయ కార్య దర్శిగా గుర్రం శంకర్, కోశాధికారిగా వెల్దండి సత్యనారాయణ(నవతెలంగాణ), సలహాదారులుగా గజనాల మహేందర్ (వెలుగు), పుల్ల రవితేజ (ఆర్‌బీ న్యూస్) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సామల ధనుంజయ (జనంసాక్షి), కోడెల సదానందం(సూర్య), చింతల రాజశేఖర్ (మన తెలంగాణ), బోల్ల రాజేందర్ (మనం), మోకిడి సతీష్ (ప్రజాజ్యోతి)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసం తగ్గించాలి

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో డైరీ సన్నాహక ససమావేశం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పీఆర్‌టీయూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రెండో వేతన సవరణ కమిటీ ప్రభు త్వానికి చేసే సిఫారసులో వివిధ కేటగిరీలో ఉన్న ఉద్యోగుల ఉపా ధ్యాయుల వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల కోరిక మేరకు పనికి తగిన వేతనాన్ని ఇవ్వాలని కోరారు.సమావేశంలో జిల్లా బా ధ్యులు శరత్‌జీ, మల్లేశం, అర్జున్, అశోక్, కుమారస్వామి పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-మహాముత్తారం

సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని బంజారా ఐక్యవేదిక జయ శంకర్ భూపాలపల్లి కమిటీ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేం ద్రంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 15 కోట్ల జనాభా గల బంజారా గిరి జనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీ శ్రీ శ్రీ సత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరాఉ. శివలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలో అన్ని తండా లలో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో వద్ద సంప్ర దాయాలతో మహా భోగ్ బండారు పూజలను నిర్వహించుకుంటారని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.

కాంగ్రెస్ కార్యకర్తలు హాజరు కావాలి

నవతెలంగాణ-రేగొండ

నేడు మండల కేంద్రం మీదుగా కాలేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి బందం వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రేగొండలో మంగళవారం వారికి స్వాగతం పలికేందుకు రేగొండ ఉమ్మడి మండలం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో రేగొండ మండల కేంద్రంలోని ఇంద్రమ్మ విగ్రహం వద్దకు తరలి రావాలని ఎంపీపీ లక్ష్మీరవి కోరారు.



సమ్మక్క-సారలమ్మ గద్దెలు ముస్తాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని దుబ్బపేట శివారు, చిన్నతూండ్ల గ్రామం పంట పొలాల్లో ఉన్న సమ్మక్క-సారలమ్మ గద్దెలు దుబ్బు జాతరకు ముస్తాబు అయ్యాయి. అదే గ్రామానికి చెందిన గౌడ కులస్తులు ఈ జాతరను నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఈ ఆలయానికి చైర్మన్‌గా కోట లక్ష్మయ్యగౌడ్ ఉన్నారు.ఆయన నేతత్వంలో అమ్మవార్ల గద్దెలు రంగురుగులతో ముస్తాబు అయ్యాయి. సందర్శకులకు మంచినీటి, మరుగుదొడ్లు, స్నానపు గదులు తదితర సౌకర్యాలు ఎండోమెంట్ నుంచి మంజూరైన నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రతి మూడేళ్లకొక్కసారి మేడారం మహజాతర ఉత్సవాలు పురస్కరించుకుని దుబ్బ జాతరను నిర్వహించునట్లుగా తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా

టిప్పర్ స్వాధీనం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని కాలువపల్లి మానేరు వాగు ప్రాంతం నుంచి సోమవారం అక్రమంగా తరలిస్తున్న టిప్పర్, జేసీబీని పట్టుకున్నట్లు చిట్యాల సెకండ్ ఎస్సై శాఖన్ తెలిపారు. మండలంలోని కాలువపెల్లి ప్రాంతం నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు భూపాలపల్లి మైనింగ్ డిపార్ట్మెంట్‌కు చెందిన అధికారులు బి రవీందర్ ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు.



సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలోని నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 31 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

నేడు సీఎం రేవంత్ మేడిగడ్డ పర్యటన

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాళేశ్వరం మేడిగడ్డ ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతిని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు మేడిగడ్డ సందర్శన వస్తున్నట్టుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంసీ రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ యంత్రాంగం సందర్శించనున్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఏఎస్‌యూ సొసైటీ అధ్యక్షుడిగా 'వేల్పుల'

నవతెలంగాణ-మల్హర్‌రావు

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడు చింతల కుమాం యాదవ్,ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ సూచన మేరకు (ఏఎస్‌యూ) విద్యార్థి సంఘం కాటారం సబ్ డివిజన్ అధ్యక్షుడిగా మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన వేల్పుల మహేందర్‌ను నియమించినట్టు అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నియామకపత్రాన్ని అందజేశారు.తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్,కుమార్ యాదవ్, బండి సుధాకర్‌లకు మహేందర్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏడబ్ల్యుయు మహిళ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, మండల అధ్యక్షురాలు ఏనుగు నాగరాణి పాల్గొన్నారు.




ఆరె సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

ఆరె సంక్షేమ సంఘం మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు అధ్యక్షుడు లాండే సాంబశివరావు తెలిపారు. ఎన్నికల కమిటీ గౌరవ అధ్యక్షులుగా తోర్నే రాజు, అధ్యక్షులు గాలాండే సాంబశివరావు, ఉపాధ్యక్షులుగా. గుండెకారిరమేష్ కుసుంభ, సాంబయ్య, ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి రమేష్, కోశాధికారి పేరువాల రాజేందర్, కార్యవర్గసభ్యులు లటిక రవీందర్, డోబిడి శ్రీనివాస్, ఇజ్జిగిరి, సాంబయ్య, ముఖ్య సలహాదారులు గా. మోర్తేల రాజేందర్, అడగాని శ్రీనివాస్లను ఎన్నుకున్నట్లు తెలిపారు ఎన్నికైన కమిటీ సంఘం అభివద్ధి కోసం కషి చేస్తానని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ములుగు
21 నుండి 24 వరకు
మేడారం మహాజాతర
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com





మంత్రులు సీతక్క, సురేఖకు కృతజ్ఞతలు : లచ్చు పటేల్



నవతెలంగాణ-తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరైన మేడారం మహాజాతరకు ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ములుగు జిల్లా తాడ్వాయి గ్రామ పంచాయతీలోని కొండపర్తి గ్రామానికి చెందిన ఆదివాసి ముద్దుబిడ్డ అర్రెం లచ్చు పటేల్‌ను ప్రభుత్వం నియమించినందుకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్కకు, దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మేడారం ఉత్సవ కమిటీ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ విలేకర్లతో మాట్లాడుతూ మంత్రులు సీతక్క, కొండ సురేఖల ఆధ్వర్యంలో అన్ని సామాజిక వర్గాల నుండి మేడారం మహా జాతరకు పాలక మండలిని ఎన్నుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు మేడారం వనదేవతల జాతరను విజయవంతం చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు మంత్రులు నాయకుల సహాయ సహకారాలతో తనవంతు కృషి చేస్తానని చెప్పారు. మేడారం మహా జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు.

జాతరలో అధికారులు అంకితభావంతో పనిచేయాలి

- ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ - ములుగు

మేడారం మహా జాతరకు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి మేడారం జాతరను విజయవంతం చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం ములుగు కేంద్రంలో జాతర విధులకు కేటాయించిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర విజయవంతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, అన్ని వర్గాల వారు సమన్వయంతో పని చేయాలన్నారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జాతర పరిసరాల్లో ఆర్అండ్‌బీ శాఖవారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జనసమూహంలో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని, జాతర చుట్టూ 5కి.మీ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్‌లు, మాస్కులు ఇవ్వాలన్నారు. వైద్య పరంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖలవారు సెక్టార్లను అంతర్గతంగా విభజించి, సిబ్బందికి షిప్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని అమలుచేయాలని అన్నారు. జాతరలో పేపర్, క్లాత్, జూట్ సంచులను వాడాలన్నారు. మహా జాతర ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా జరుపుకోవాలనే సందేశం ప్రతి ఒక్కరికీ తెలియాలన్నారు. గద్దెల వద్ద సందర్శకులకు మెరుగైన సేవలందించాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ మాట్లాడుతూ జాతరలో గతం కంటే మెరుగైన సేవలు అందించాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి సెక్టార్‌లో తాగునీరు, టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు ఉండేలా, సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వేణు గోపాల్, సెక్టోరల్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుత్ వైర్ తగిలి యువకుడు మృతి

- వన్యప్రాణుల వేటకు విద్యుత్ వైర్లు అమరుస్తున్న వారిని శిక్షించాలి : స్థానికులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



అడవి జంతువుల వేటకు గుర్తు తెలియని దుండగులు అమర్చిన విద్యుత్ వైర్ తగిలి యువకుడు మతిచెందిన సంఘటన మండలంలోని దుంపలగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పస్రా పోలిస్‌స్టేషన్ పోలీసుల కథనం ప్రకారం దుంపలగూడెం గ్రామానికి చెందిన పిండి రమేష్(28) తన స్నేహితుడు అనిల్‌తో కలిసి తప్పిపోయిన తన గొర్రెల మందలోని ఒక గొర్రెను వెతికేందుకు అడవికి వెళ్లాడు. ఈ క్రమంలో వన్యప్రాణుల వేటకు అమర్చిన విద్యుత్ వైర్ తగిలి సంఘటన స్థలిలోనే మతిచెందారు. మతుడి తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం రమేష్ మతదేహాన్ని ములుగు సామాజిక ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొద్దిరోజుల క్రితం కూడా గ్రామంలో ఇలాంటి సంఘటన తలెత్తడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వన్యప్రాణుల వేటకు విద్యుత్ వైర్లు అమరుస్తున్న దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

మేడారం జాతరకు లక్నవరం నీటి విడుదల

- ఏఈ అర్షద్ లక్నవరం చెరువు

నవతెలంగాణ-గోవిందరావుపేట



తెలంగాణ కుంభ మేళా అయిన మేడారం జాతరకు సందర్శకుల స్నానాల కోసం లక్నవరం నీటిని విడుదల చేసినట్టు ఏఈ అర్షద్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అర్షద్ మాట్లాడుతూ ఆసియాలోని అతిపెద్ద గిరిజన జాతరైన మేడారానికి ప్రతి జాతరకు లక్నవరం నీటిని విడుదల చేయడంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం నేడు లక్నవరం నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులుగా లక్నవరం చెరువు తూముల నుండి నీటిని సద్దిమడుగు ప్రాంతంలో గేజ్ పూర్తి చేసి తద్వారా దయ్యాలవాగు.. జంపన్న వాగుకు నీటిని విడుదల చేసినట్టు చెప్పారు. మేడారం సందర్శకులు వాగులో తగు జాగ్రత్తలు చేపడుతూ స్నానాలు ఆచరించాలని సూచించారు. లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులను పిల్లలను వెళ్ళనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

'సమ్మెను జయప్రదం చేయాలి'

నవతెలంగాణ-వెంకటాపురం



కార్మికులు ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మెను -గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు సంబంధిత వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్ర మంలో సీఐటీయూ మండల అధ్యక్షులు కట్ల నరసింహాచారి పాల్గొని మాట్లాడారు. సమ్మెకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు రంజిత్, తాటి శ్రీను, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మేడారం ట్రస్ట్ బోర్డ్‌లో గిరిజనేతరుల డైరెక్టర్లను తొలగించాలి

- జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర

నవతెలంగాణ-వెంకటాపురం



ఆదివాసీ ఇలవేల్పు సమ్మక్క సారలమ్మ జాతర మేడారం ట్రస్ట్ బోర్డులో గిరిజనేతర డైరెక్టర్‌లను తొలగించాలని జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయిదొర డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో రేగా గణేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాయి పాల్గొని మాట్లాడారు. మేడారం ట్రస్ట్ బోర్డులో గిరిజనేతరుల డైరెక్టర్ల వల్ల ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. మేడారం ట్రస్ట్ బోర్డులో డైరెక్టర్లుగా ఆదివాసి సంఘ నాయకులను నియ మించాలని కోరారు. ఈ సమావేశంలో జీఎస్పీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ పూనెం ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకష్ణ, చింత మోహన్, మట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఇన్‌చార్జి ఎఫ్ఆర్ఓ ఈ కృష్ణవేణి

నవతెలంగాణ -తాడ్వాయి

పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత అని ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ, డీఆర్ఓ ఈ కృష్ణవేణి అన్నారు. సోమవారం జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఏటూర్ నాగారం ఎఫ్డిఓ అనూజ్ అగర్వాల్ ఆదేశాల మేరకు మేడారం అటవీ ప్రాంతంలో క్లీన్ మేడారం- గ్రీన్ మేడారం లో భాగంగా అడవి ప్రాంతంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించుకుంటూ, సందర్శకులకు పరిసరాల పరిశుభ్రత పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ అడవి ప్రాంతాలలో బస చేసే సందర్శకులు విచ్చలవిడిగా ఎక్కడబడితే అక్కడ జంతువుల కళేబరాలు ప్లాస్టిక్ పదార్థాలను పడేయొద్దని సూచించారు. భావితరాల కోసం పర్యావరణం, వనరులను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతరకు వచ్చే ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పర్యావరణం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జ్ఞానేశ్వర్ ఎఫ్ ఎస్ ఓ మేడారం వాంకుడోతు లింగానాయక్, గంగారం ఎఫ్ఎస్ఓ కుమార స్వామి, కె స్వరూప రాణి, ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







పొలాల్లో కరెంటు తీగలు అమరిస్తే కేసులు

- జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్

నవతెలంగాణ - ములుగు

వన్యప్రాణులను వేటాడే ఉద్దేశంతో పొలాలలో, అడవుల్లో కరెంటు తీగలను అమరుస్తున్నారని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ప్రకటనలో హెచ్చరించారు. ములుగు జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో వన్యప్రాణులను వేటాడేందుకు గానీ, అడవి జంతువుల నుండి వారి పంటను రక్షించుకోవడానికి గాని కొందరు స్థానిక అడవులు, పొలాలలో విద్యుత్ తీగలను అమరుస్తున్నారని అన్నారు. తద్వారా అనేక మూగజీవాలు, మనుషులు మత్యువాత పడుతున్నారని అన్నారు. అలా చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చేస్తామని అన్నారు. పొలాల్లో, అడవుల్లో విద్యుత్ వైర్‌లు అక్రమంగా అమర్చే వారి జాబితా స్థానిక పోలీస్‌ల ద్వారా సేకరించి విచారణ చేపడతామని అన్నారు. అక్రమంగా విద్యుత్ వైర్ లు పెట్టే వారి సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని అన్నారు.



కొండ గొర్రె స్వాధీనం.. 'జూ'కు తరలింపు

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో కొండ గొర్రె పిల్ల లభ్యమైంది. వివరాల్లోకి వెళ్తే... కాటాపూర్ గ్రామ సమీపంలో గొర్రెలు మేతకు వెళ్లి తిరిగి రాగా పశువులలో కొండగొర్రె వచ్చింది. కనకదుర్గ హోటల్ వద్ద కూర్చున్న స్థానికులు, హోటల్ యజమాని గమనించి స్థానిక ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ టెరిటోరియల్ అధికారి కోట సత్తయ్య ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్ కుడుముల బక్కయ్య, ఎఫ్ఎస్ఓ వజ్జ లక్ష్మీనర్సు సంఘటన స్థలానికి చేరుకొని కొండ గొర్రె పిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వరంగల్ జూ పార్కుకు సురక్షింతంగా తరలించారు. దీంతో హోటల్ యజమాని, స్థానికులను అటవీశాఖ అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది సునీల్, సాంబయ్య, సుక్రు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టమ్మ వద్ద రోడ్ పనులను జిల్లా ఎస్పి శబరిష్ పరిశీలన

వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ - ములుగు



మేడారం జాతర సమీపిస్తున్నందున వాహనాల రాకపోకలపై జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. సోమవారం జాతీయ రహదారి పనులలో భాగంగా గట్టమ్మ దేవాలయ సమీపంలోని కల్వర్టు పనులను జాతీయ రహదారి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. మేడారం జాతర సమీపిస్తున్నందున భారీ సంఖ్యలో వాహనాలు వసాయని, రోడ్డు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. ఏదైనా సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయదారుల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. కల్వర్టు పక్కగుండా కాజ్ వే ఏర్పాటు కోసం పోలిస్ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్ ఎగ్జిక్యూటివ్, ఇంజనీర్ మనోహర్, చైతన్య, డీఎస్పీ రవీందర్, సీఐ మేకల రంజిత్ కుమార్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నుండి అంజద్ పాష బహిష్కరణ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి అంజాద్ పాషాను సీపీఐ(ఎం) నుండి బహిష్కరిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాషా గత కొన్ని నెలలుగా పార్టీ కార్యకలాపాలలో పాల్గొనకుండా, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పనికి దూరంగా ఉన్నాడని, అయినా పార్టీ అవకాశం ఇచ్చి పనిలోకి రావాలని కోరామన్నారు. కొన్ని రోజులుగా పార్టీలో నిర్మాణ రాహిత్యంగా పార్టీలో ముఠా తయారు చేయాలని ప్రయత్నించి విఫలం అయ్యాడని అన్నారు. పార్టీ సభ్యత్వం రెన్యువల్ తను చేసుకోనని, తన మండలంలో చేయనని చెప్పాడని తెలిపారు. పార్టీని వీడుదామని, వేరే పార్టీకి పోవాలని పార్టీ కార్యకర్తలను ప్రేరేపించాడని అన్నారు. ఇతని చర్యలను వ్యతిరేకించి, కేడర్ సీపీఐ(ఎం)లోనే ఉంటామని, పార్టీని వీడేది లేదని పాషాకు తెగేసి చెప్పి పార్టీ జిల్లా నాయకత్వానికి ఫిర్యాదు చేశారన్నారు. తీరు మార్చుకోవాలని అంజద్ పాషాకు షోకాజ్ నోటీసు పార్టీ ఇచ్చిందన్నారు. అతనికి ఇచ్చిన అన్నీ అవకాశాలను దుర్వినియోగం చేశాడన్నీరు. దీంతో పాషాను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

స్కాలర్ షిప్స్ మంజూరులో అధికారుల నిర్లక్ష్యం

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్

నవతెలంగాణ - ములుగు

స్కాలర్ షిప్స్ మంజూరులో జిల్లాస్థాయి అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు కష్టాలు ఎదుర్కొంటున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బొచ్చు సంజీవ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో రత్నం ప్రవీణ్ మాట్లాడారు. పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని పోరాటాలు చేయడం ద్వారా ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. ఆయా నిధులను విద్యార్థులకు మంజూరు చేయడంలో జిల్లా స్థాయి ఎస్సీ ఎస్టీ బీసీ అధికారులు(డిడి)నిర్లక్ష్యం వహిస్తున్నట్టు ఆరోపించారు. స్కాలర్షిప్ డబ్బులు మంజూరు చేయాలని కోరగా దాటవేస్తున్నారని అన్నారు. దీంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థుల పై ఫీజుల కోసం ఒత్తిడి చేస్తున్నారని, వెంటనే స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చంటి రవీందర్ నర్సింగ్ వేణు నాగరాజు అరుణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

నవతెలంగాణ- తాడ్వాయి

అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతిచెందిన ఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట గ్రామానికి చెందిన భార్గవి(26) అదే తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధి ఎల్బాక గ్రామానికి చెందిన నువ్వుల దేవేందర్‌తో సుమారు పదేళ్ల క్రితం వివాహమైంది. ఆమెకు కుమారుడు, కూతురు ఉంది. ఎల్బాక గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మూడు నెలల నుండి భర్త దేవేంద్రకు వేరే మహిళ తో అక్రమ సంబంధం ఉన్నదని, కుటుంబంలో తగాదాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో ఇంటిలో డిజిల్ పోసుకొని ఆత్మహత్య చేసున్నట్టు మంటల్లో పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే విగత జీవిగా మృతిచెంది ఉంది. కానీ డీజిల్ పోసుకొని ఆత్మహత్యగా చిత్రీకరించారని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆరోపించారు. వారి ఫిర్యాదు మేరకు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అభివృద్ధికి ఆమడదూరంలో...

వెంకటాపురం, వాజేడు మండలాలు

- సమస్యలు అపరిష్కృతం.. పర్యవేక్షణ కరువు
- అధికారుల మొక్కుబడి పర్యటనలు
- విభజన అనంతరం అన్ని సమస్యలే...

నవతెలంగాణ -వెంకటాపురం

జిల్లాల విభజన అనంతరం వెంకటాపురం, వాజేడు మండలాలు నూతనంగా ఏర్పాటు చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విలీనం చేశారు. అనంతరం తిరిగి ములుగు జిల్లాలో కలిపారు. మొదట్లో గిరిజన గ్రామాల్లో జిల్లా అధికారులు క్రమం తప్పకుండా పర్యటించారు. రాత్రి వెళల్లో నిద్రించి గిరిజన గ్రామాల్లో నెల కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో మండలాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఆకాంక్షించారు. కానీ, వెంకటాపురం మండలంలో జిల్లాస్థాయి ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో కొంతమంది సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు డివిజన్ కేంద్రాల్లో ఉండాల్సిన కార్యాలయాలన్ని వెంకటాపురం మండల కేంద్రంలో ఉండేవి. జిల్లాల విభజన అనంతరం మండల కేంద్రంలోని కార్యాలయాలు తరలెళ్లాయి. ఎక్సైజ్ కార్యాలయం, ట్రైబల్ వేల్ఫేర్ కార్యాలయం తరలిపోయింది. ఆస్పత్రి సామర్థ్యం, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సామర్థ్యాన్ని తగ్గించారు. వసతి గృహలు తరిలించారు. ముఖ్యంగా గిరిజన అభివృద్ధికి తోడ్పాటందించే ఐటీడీఏను పూర్తిస్థాయిలో విలీనం చేయక పోవడంతో ఇసుక అనుమతులు ఇవ్వడానికి తప్ప గిరిజన సమస్యలు పరిష్కరించే దిశగా ఏటూరునాగారం ఐటీడిఏ లేదు. మండల కేంద్రంలో ఫైర్‌స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీకళాశాల, పాలెం ప్రాజెక్టు కాల్వల పనులు పూర్తి స్థాయిలో జరగక పోవడంతో ఏజన్సీ గిరిజన రైతులకు సాగునీరందని దుస్థితి నెలకొంది. జరుగుతున్న కొన్ని అభివృద్ధి పనుల్లో సైతం జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నాసిరకపు పనులు చేపడుతున్నట్టు ఆరోపణలొస్తున్నాయి. ఇక వాజేడు మండలం వైజంక్షన్ నుంచి వెంకటాపురం మండలం ఎదిర వరకు రూ.42 కోట్లతో జరుగుతున్న ప్రధాన రహదారి పనులు, వెంకటాపురం మండల కేంద్రం నుంచి వాజేడు మారుమూల ప్రాంతాలను కలుపుతూ కనకదుర్గ గుడి నుంచి ఎడ్జర్లపల్లి వరకు రూ.4కోట్లతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులు సక్రమంగా చేపట్టట్లేదని సమచారం. అలాగే వెంకటాపురం, వాజేడు మంలాలు ఉమ్మడిఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఉండేది. మలుగు జిల్లాలో విలీనం అనందరం వాజేడు, వెంకటాపురం మండలాలు ఏటూరు నాగారం ఐటీడీఏ పరిథిలోకి వచ్చినా నేటికీ కొన్ని శాఖలు భద్రాచలం ఏటీడీఏ పరిధిలోనే ఉన్నాయి. పూర్తి స్థాయిలో ఏటూరునాగారం ఐటీడీఏలో శాఖలు విలీనం చేయక పోవడంతో వాజేడు, వెంకటాపుం మంలాలకు చెందిన గిరిజనులు అభివృద్ధికి నోచుకోని పరిస్థితి.



అభివృద్ధికి దూరమైన గిరిజనులు



ములుగు జిల్లాలో మండలాలను విలీనం చేసినా నేటికి భద్రాచలం ఐటీడీఏ నుంచి ఏటూరునాగారం ఐటీడీఏలోకి విలీనం చేయక పోవడంతో ఈ మండలాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐటీడీఏ నుంచి గిరిజనులకు వావల్సిన రాయితీలు రావడంలేదు. ఏటూనునాగారం ఐటీడీఏ కు వెళితే భద్రాచలం ఐటీడీఏ కు వెల్లండంటే భద్రాచలం వెళితే ఏటూరునాగారం అంటూ గిరిజనులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

\- జెజ్జరి సుదర్శనరావుదొర

ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదు



ములుగు జిల్లాలో రెండు మంలాలు విలీనం చేశారు. ఇంకా భద్రాచలం నియోజవర్గంలోనే ఓట్లు వేయాల్సి వస్తుంది. భద్రాచలంలో ఓట్లు వేస్తే ములుగు జిల్లాలో ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. విసిరి వేయబడ్డ మండలాలుగా వెంకటాపురం, వాజేడు మండలాల పరిస్థితి తయారైంది.

\- కట్ల నర్సింహచారి

వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలి

- అఖిల భారత యాదవ మహాసభ

ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జి రాజయ్యయాదవ్

నవతెలంగాణ - ములుగు

గత ప్రభుత్వం సూచనల మేరకు ములుగు జిల్లాలో గొర్రెల కోసం డీడీలు కట్టిన 543 మంది యాదవులకు న్యాయం చేయాలని, వెంటనే డీడీలు కట్టిన యూనిట్లకు గొర్రెల పంపిణీ చేపట్టాలని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములుగులోని గాంధీ పార్క్ ఆవరణలో మద్దినేని తేజ రాజు యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ములుగు జిల్లాలోని యాదవులు గొర్రెల కోసం 18 నెలల క్రితం డిడీలు కట్టారని, వారికి ఇప్పటివరకు గొర్రెలు పంపిణీ చేయలేదని పేర్కొన్నారు. యాదవుల అభివద్ధి కోసం చేపట్టిన పథకంపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఒక్కో డిడికి 43,750 ల చొప్పున కట్టించిన అధికారులు ఇప్పటి వరకు గొర్రెల పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. అప్పులు తెచ్చి బీడీలు కట్టిన యాదవులు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పాలకులు స్పందించి వెంటనే గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం పరపతి సంఘాల అధ్యక్షులు బైకాని సాగర్ యాదవ్, చెదవాడ శ్రీనివాస్, వల్లాల నరసయ్య, మాదం సాగర్, గాదం కుమార్, సాయి, కత్తుల కుమార్, మల్లేష్, రేసు యాకన్న, కొర్ల కొమురయ్య, వీరయ్య, రమేష్, సత్యనారాయణ, బాబురావు, శ్రీనివాస్, వెంకటప్పయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

దళితుల ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

నవతెలంగాణ-ఆత్మకూరు



16 న పరకాలలో జరిగే దళితుల ఆత్మీయ సమ్మేళనానికి దళితులంతా తరలి రావాలని దళిత హక్కుల పోరాట సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు దిలీప్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత కుటుంబ సభ్యులు పెరుమండ్ల శ్రీనివాస్, బరుపట్ల కిరీటి, మంద చంద్రమోహన్, కోకిల చక్రపాణి, జన్నారపు బిక్షపతి, గుర్రం మధుకర్,ఒంటేరు కుమార్, తనుగుల కుమార్, మంద శ్రీను, పోతుగంటి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన సీఐ రంజిత్‌రావు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట సర్కిల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పి.రంజిత్‌రావు సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను ఆ యన కార్యాలయంలో మర్యాద పూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కతజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగే లా విధులు నిర్వహించాలని సీఐకి పలు సూచనలు చేశారు.

సీఐని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-ధర్మసాగర్



ధర్మసాగర్ నూతన సిఐ విశ్వేశ్వర్ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎ మ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు బొడ్డు దయాకర్ సోమవారం మం డల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు బుర్రి సతీష్, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మంద రాజు, ఎంఎస్‌పి వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎం ఎస్ పి తెలంగాణ బండారి సురేందర్, గంగారపు శ్రీనివాస్, బొడ్డు శాంతిసాగర్, చింత శ్రీనివాస్ గౌడ్, కొట్టే శివ, కొట్టె కళ్యాణ్, కమలాకర్ ముదిరాజ్, మంద సైమన్, చిలుక రాజు, సొంపెల్లి అన్వేష్, భూపాల హరీష్ పాల్గొన్నారు.

సుబేదారి సీఐగా వాసుదేవరావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓగా ఎస్.వాసుదేవరావు సోమవారం బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సందీప్

నవతెలంగాణ-రాయపర్తి



రాయపర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా వడ్డె సందీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ కుమార్ మా ట్లా డుతూ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతే పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలి పారు. జూదం, అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

ఏనుమాముల సిఐగా కిషన్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాముల సిఐగా పుల్యాల కిషన్ సోమ వారం పదవి బాధ్యత లు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న సిఐ మహేందర్ ఎస్ బి కి బదిలీ కాగా, నర్సంపేట రూరల్ సీఐగా పనిచేస్తున్న కిషన్ ఏనుమాముల సీఐగా బదిలీ అయ్యారు.

పర్వతగిరి సిఐగా రాజగోపాల్

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి సిఐగా బి రాజగోపాల్ సోమవారం బా ధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన అనుముల శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా అతని స్థానంలో ఖమ్మం జిల్లా చర్ల సీఐగా పనిచేసిన రాజగోపాల్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట



నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒ క్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతు న్నారని ఆధ్యాత్మికతతోనే మానసిక ప్ర శాంతత చేకూరుతుందని మాజీ స ర్పంచ్ కందగట్ల రవి అన్నారు. బ్రహ్మ ర్షి భక్త మార్కండేయ జయంతిని పుర స్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని శివ మార్కండేయ ఆలయంలో భక్త మార్కండేయనికి పంచామత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మార్కండేయ స్వామి వైభవ వ్రతాన్ని, మార్కండేయ హోమాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, తాటి రమేష్ ఆచార్యులు కన్నుల పండుగగా నిర్వ హించారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని, చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వా హనంపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించగా మహిళలు మంగళ హార తులతో స్వాగతం పలికారు. ఈ వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్ర కాష్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, పాలకవర్గ సభ్యులు బూర లక్ష్మీనారాయణ, దిడ్డి ప్రభాకర్, పద్మశాలి యువసేన మండల అధ్యక్షులు వద్దేపల్లి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ కాశిబుగ్గలోని మార్కండేయ దేవాలయంలో అభిషేకాలు, పూజలు, హోమాలు నిర్వహించారు. అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గుండు చంద్రమౌళి, శం కర్, రాజ్‌కుమార్, నవీన్, అంజనేయులు, శ్రీధర్, సాగర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొ న్నారు. 21వ డివిజన్ లో మార్కండేయ జయంతి ఉత్సవాలను సోమవారం పద్మశాలి సేవాసంఘం ట్రస్టు ఆధ్వర్యంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు సుంకనపల్లి శ్రీనివాస్,గోరంటాల రాజు, గోవికొండ సుధాకర్, ఆకేన వెంకటేశ్వర్లు, గాదె ప్రభాకర్, సారంగపాణి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరు : భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు మం డల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో మార్కండేయ జ యంతి వేడుకలను సోమవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య, పాసికంటి రాజేంద్రప్రసాద్,డాక్టర్ చంద్రమోహన్, మండ ల పద్మశాలి అధ్యక్షుడు వెల్దె వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు మార్త రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి వద్దేపల్లి ప్రసాద్, పద్మశాలి సంఘం అధ్యక్షులు వద్దేపల్లి వేణు గోపాల్ ,మార్త కేదారి, అల్వాల రవి, వెంగళదాసు వెంకట నర్సు, చిందం నరేందర్, పాపని రవీందర్, వద్దేపల్లి రవి, కొంపెల్లి రవీందర్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో కేజీబీవి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పర్వతగిరి



నర్సంపేట పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో శోటకన్ జపాన్ కరాటే బిడు ఇండియా హాంబు సంస్థ ఆధ్వర్యంలో క్యోషి రచ్చ శీనుబాబు జాతీయ స్థాయి కరాటే పోటీలను నిర్వహించగా 37 మంది పర్వతగిరి కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 13 గోల్డ్ మెడల్స్, 10 సిల్వర్ మెడల్స్, 14 మంది బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ విద్యార్థులను జిసిడివో ఫ్లోరెన్స్, స్పెషల్ ఆఫీసర్, మండల నోడల్ అధికారి జి.లింగారెడ్డి, నాజియా సల్మా, కోచ్ పార్థసారథి, ఉపాధ్యాయునిలు అభినందించారు.

కరాటే పోటీల్లో ఏనుగల్ విద్యార్థులకు పతకాలు

నర్సంపేటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని ఏనుగల్ విద్యార్థులు తమ ప్రతిభా నైపుణ్యంతో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన గూడ అద్వైత్, అలంకత్ వర్మ, తమ్మిశెట్టి మనీష్, అక్షిత్, గుండారపు భీంరావు, దాసరి సాత్విక్, బుక్క అర్జున్ పటేల్, కోచ్ మాస్టర్ కోలా పార్థుయాదవ్‌తదితరులను సోమవారం ఎంపిటీసీ కోల మల్లయ్య, మాజీ సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి నర్సింగం, మాజీ ఉప సర్పంచ్ గుండారపు సతీష్ రావు, గూడ నరేందర్ వర్మ, కానిగంటి వెంకటేశ్వర్లు, నల్లెల వెంకన్న, బాలచందర్ తదితరులు అభినందించారు.

కరాటేలో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

నల్లబెల్లి : నర్సంపేటలో సోమవారం నిర్వహించిన కరాటే పోటీలలో నల్లబెల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు ఎంతో ప్రతిభ చూపించి ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. షోటోకాన్ జపాన్ కరాటే డు ఇండియా హంబు నిర్వహించిన కరాటే ఛాంపియన్‌షిప్- 2024 కరాటే పోటీలలో కేజీబీవీ విద్యార్థులు 88 మంది పాల్గొని 32 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, 28 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్, 28 మంది విద్యార్థులు బ్రౌంజ్ మెడల్ సాధించారు. వీరిని మంగళవారం పాఠశాల ఆవరణంలో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, కరాటే మాస్టర్ విజయ్ కుమార్, పీఈటి సునీత, ఇతర ఉపాధ్యాయ బందం, తదితరులు అభినందించారు.

మథర్స్‌లాండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

నర్సంపేట : కరాటే పోటీల్లో మథర్స్‌లాండ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈ నెల 11న ఏటూరునాగారంలోని గిరిజన భవన్‌లో సూర్య షోటోకాన్ కరాటే డూ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి 15 సంవత్సరాల బాలుల కటాస్‌లో మథర్స్ లాండ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. 9వ తరగతి విద్యార్థి ఎం.విగ్నేశ్వర చారి, రిత్విక్ చంద్ర ప్రతిభను కనపర్చి బంగారు పతకాన్ని సాధించగా 9 సంవత్సరాల బాలుర విభాగంలో సాన్విత రుషి, పునీత్ సాయి వెండి పతకాలను గెలిచారు. విద్యార్థులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్కచే బంగారు పతకాలను అందజేశారు. సోమవారం పాఠశాలలో ప్రతిభను చాటుకున్న విద్యార్థులను చైర్మన్ పి.రమేష్, కోచ్ మాస్టర్ షేక్ జానీ, మాస్టర్ పి.శ్రీనాథ్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

ఇంటి స్థలాన్ని అప్పగించాలని వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉమ్మడి ఆస్తిలో తమకు రావలసిన స్థలాన్ని తమకు అప్పగించి న్యాయం చేయాలని దేశాయిపేటకు చెందిన బాధితులు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం దేశాయిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు పసునూరి స్వామి (సామేల్), పసునూరి ఎల్లయ్యలు మాట్లాడుతూ తమ తాత పసునూరి ప్రకాశం దేశాయిపేటలో 220 గజాల స్థలం కొని ఇంటిని నిర్మించారని అన్నారు. ఇంటి స్థల విషయంలో మాకు, మా చిన్నాన్న కుమారులు (యాకోబు, భాస్కర్)లకు మధ్య గొడవలు జరుగుతుండగా, స్థానిక పెద్దమను షులు పంచాయతీ నిర్వహించి 220 గజాల స్థలాన్ని రెండు భాగాలుగా విభజించి 110 గజాలు మాకు ఇచ్చారని తెలిపారు. అందుకు తాము యాకోబు, భాస్కర్ లకు రూ లక్ష యాభై వేలు ఇవ్వాలని తీర్మానించగా అందులో మేము రూ.75వేలు ఇచ్చామని మిగతా రూపాయలు కాంపౌండ్ వాల్ నిర్మాణం అనంతరం ఇస్తామని పెద్దల సమక్షంలో ఒప్పుకున్నాము. రెండు రోజుల క్రితం తాము కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టగా అదే రోజు రాత్రి మా చిన్నాన్న కుమారుడైన భాస్కర్ మద్యం సేవించి తనతోపాటు మనకు కొందరిని తీసుకువచ్చి అర్ధరాత్రి వేళ కాంపౌండ్ వాల్ కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే ఇంటి స్థలం విషయంలో భాస్కర్ పెద్దమనుషుల సమక్షంలోని తమపై దాడి చేశాడని, అతని వల్ల తమకు, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని పోలీస్ అధికారులు స్పందించి భాస్కర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని, మా ఇంటి స్థలాన్ని మాకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

కల్వర్టులను పరిశీలించిన ఎస్సై

నవతెలంగాణ-దామెర



నేడు సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని 163 జాతీయ రహదారిపై దామెర నుండి ఎస్ఎస్ఆర్ వరకు గల రహదారిపై ఉన్న కల్ వర్ టు లను ఎస్సై కొంక అశోక్ తనిఖీ చేశారు. వీరి వెంట సిబ్బంది ఉన్నారు.

నూతన ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం వడ్లకొండ వాస్తవ్యులు కోదాటి కుమార్ రావు-సుధా దంపతులు తమ వంతుగా రూ.51,116లు విరాళంగా మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ కు సోమవారం అందజేశారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్-జనగామ

మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

పిల్లల కదలికలపై దృష్టి సారించాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

చిన్నారుల కదలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మాపురం పెద్ద చెరువులో ఈతకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి చెందడం మనసు కలచివేసిందని అన్నారు. చిన్నారుల మృతదేహాలు సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టుమార్టం కై తీసుకువచ్చారు. చిన్నారుల మృతదేహాలను చూసి ఆమె విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జరిగిన ఘటనపై అరతీసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామాల్లోని చెరువుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుంటూ గ్రామపంచాయతీ వారు భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఝాన్సీ రెడ్డి వెంట మాజీ టీపీసీసీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్‌కు 393 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మూడో విడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ఎగ్జామ్‌కు సోమవారం జిల్లా వ్యాప్తంగా 405 మంది హాజరు కావలసి ఉండగా 393 మంది పరీక్షకు హాజరైనట్లు, 12 మంది గైరజరైనట్లు ఇంటర్మీడియట్ విద్యాశాఖ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 432 మంది విద్యార్థులకు గాను 369 మంది హాజరైనట్లు 63 మంది గైరాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో 162 మంది విద్యార్థులకు ఇరువురు విద్యార్థులు గైరాసరై 160 మంది పరీక్ష రాశారని, ఒకేషనల్ విభాగంలో 368 మంది విద్యార్థులకు 31 మంది గైరాజరై 337 మంది పరీక్ష రాసినట్లు ఆయన పేర్కొన్నారు. తనతో పాటు డిఈసి సభ్యులు ఆంజనేయరాజు జాఫర్గడ్ గవర్నమెంట్ కాలేజ్ జఫర్గడ్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో సందర్శించినట్లు పేర్కొన్నారు.

ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

నవతెలంగాణ-మరిపెడ



సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు భాషిపంగు మహేందర్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జిలు యల్.విజయ్ కాంత్ తేజవత్ అభినాయక్ పాల్గొని, సావిత్రి భాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మహిళలంతా సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్శి ఐయినాల పరశురాములు, రామకృష్ణ, నియోజకవర్గ మహిళా కన్వీనర్ జినక సువార్త, కొండ్రు పరుశరాములు, మరిపెడ మండల అధ్యక్షుడు జినక కృష్ణమూర్తి, పోలేపక ప్రవీణ్ పాల్గొన్నారు.

బీవీఎఫ్ కన్వీనర్‌గా పుష్పరాజ్ నియామకం

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ బీవీఎఫ్ కన్వీనర్‌గా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన గులగట్టు పుష్పరాజ్‌ని నియమిస్తున్నట్లు బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు బాషిపంగు మహేందర్ తెలిపారు. సోమవారం నూతనంగా ఎన్నికైన గులగట్టు పుష్పరాజ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన శ్రీదార్ల శివరాజ్, రాష్ట్ర కార్యదర్శి ఈస్ట్ జోన్ ఇంచార్జీ, మహబూబాబాద్ జిల్లాఇన్చార్జి ఎల్.విజయ్ కాంత్, దార ప్రసాద్‌రావ్, జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి ఉపేందర్, జిల్లా అసెంబ్లీ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడం కోసం పని చేస్తానని తెలిపారు.

అత్యుత్తమ ప్రతిభ చూపిన మహిళలకు అవార్డులు

- జిల్లా సంక్షేమ అధికారి జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సామాజిక,ఆర్థిక,సాధికారత రంగాల్లో అసాధారణ పరిస్థితుల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన మహిళలకు, సాధకులకు అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులను అందజేయనున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ దరఖాస్తులను హైదరాబాదులోని అమీర్పేట మధురా నగర్ వెంగల్ రావునగర్‌లోని మెట్రోస్టేషన్ ఎదురుగా ఉన్న (8-3-222) తమ శాఖ సంచాలకుల కార్యాలయంలో ఈనెల 18 లోపు అందజేయాలని ఆమె సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కట్ట నరసయ్య తండ్రి కొమురయ్య అనారోగ్యంతో మృతిచెందగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆ కుటుంబాన్ని పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ఆయన మృత దేహంపై పూలమాల వేసినివాళులఅర్పించారు. ఆ కుటుంబానికి పార్టీ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని పత్తేపురం గ్రామానికి చెందిన గూడేలి లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి 75 కేజీల బియ్యాన్ని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమన్న కళావతి అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా బాధిత కుటుంబాలకు నిరంతరంగా ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి కొమురయ్య, జలగం వెంకన్న, జంజిరాల మనోహర్, ధర్మారపు మహేందర్, వారి కుటుంబ సభ్యులు వెంకన్న, యాకన్న, గ్రామ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్, అశోక్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

మండల పరిషత్ అధ్యక్షులుగా నాగరాజు ఎన్నిక

నవతెలంగాణ-గార్ల

మండల పరిషత్ అధ్యక్షులుగా శేరిపురం ఎంపిటీసి బట్టు నాగరాజును స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆర్డివో అలివేలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జనవరి 21న మండల పరిషత్ అధ్యక్ష పదవికి ఎనిమిది మంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం కోరుతూ ఆర్డివోకు దరఖాస్తు చేయగా కొద్ది రోజుల అనంతరం ఎంపీపీగా ఉన్న మూడ్ శివాజీ చౌహన్ తన పదవికి రాజీనామా చేయడంతో రాష్ట్ర ఎన్నికల కమీషన్ అదేశాల మేరకు ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 11మంది ఎంపీటీసిలకు గాను 9 మంది ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు ఒకరు హాజరు కాగా రాంపురం ఎంపీటీసీ,వైస్ ఎంపిపి కట్టె బోయిన శ్రీనివాస్ ఎంపిపిగా నాగరాజు పేరును ప్రతిపాదించగా, ముల్కనూరు ఎంపీటీసీ మాళోత్ వెంకట్ లాల్ బలపరిచారు. చేతులెత్తే పద్ధతిలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించక ఎనిమిది మంది ఎంపీటీసీలు నాగరాజుకు మద్దతు తెలుపుతూ చేతులు ఎత్తగా, ఎంపిటీసి సభ్యుడు ఒకరు అలాగే ఉండిపోగా మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నాగరాజును ఎంపీపీగా ప్రకటించి ధృవీకరణ పత్రాన్ని అందించినట్లు ఆర్డివో అలివేలు తెలిపారు. ఈ ఎన్నికలో ఎంపీటీసీలు ధనియాకుల రాజకుమారి,శీలం శెట్టి రమేష్, పసుపులేటి సుజాత, మన్నెపల్లి సుగుణాదేవి,అళోత్ ఫరేంగస్, బి.మంజుల, కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్ బాబా, ఎంపీడీవో రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ పాల్గొనగా డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు, ఆధ్వర్యంలో గార్ల, బయ్యారం ఎస్సైలు జీనత్ కుమార్, ఉపేందర్‌లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎంపిపి ఎన్నిక పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-గార్ల

గార్ల మండల నూతన ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శేరిపురం ఎంపీటీసీ బట్టు నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా స్థానిక నెహ్రూ సెంటర్ వరకు డిజే పాటలతో బాణాసంచా లు కాల్చుతూ ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.ఈ విజయోత్సవ ర్యాలీ లో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఎంపిటీసి లు మాళోత్ వెంకట్ లాల్, రాజకుమారి, ఫరేంగస్, సుగుణాదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు,మాజీ సర్పంచ్ లు జాటోత్ రమేష్, జి.కిషన్, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు గుండా వెంకటరెడ్డి,బానోత్ రవి,మన్నె పల్లి సైదయ్య,ఎస్ ప్రవీణ్ కుమార్,బి హతిరాం, రవి,కోలా కుమార్,యాకూబ్ పాషా, బి.రాంసింగ్,సుందర్,పాల్తీయ కిషన్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నూతన తహశీల్దారుగా రవీందర్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-గార్ల



మండల నూతన తహశీల్దారుగా కే.రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రవీందర్ ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా మండల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ మాట్లాడుతూ ప్రజలు రెవెన్యూ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం నేరుగా సంప్రదించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దారు రామకృష్ణకు రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ స్వాతిబిందు ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

సీఐ రాజుని మర్యాద పూర్వకంగా కలిసిన పోగుల

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



స్టేషన్‌ఘనపూర్ సీఐగా ముస్కు రాజును సోమవారం మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పోగుల సారంగపాణి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పోగుల సుధాకర్, మాదిరెడ్డి రాఘవ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నిర్వాకం వల్లే కృష్ణా నీటి జలాల్లో...

తెలంగాణకు అన్యాయం

- టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



మాజీ సీఎం కేసీఆర్ నిర్వాకం వల్లే కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మాజీ టీపీసీసీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం కృష్ణా జలాల వాటా విషయంలో బీఆర్ఎస్ పార్టీ ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీటి వాటాల్లో అన్యాయం జరిగింది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువగా అన్యాయం చేశారన్నారు. జీఓ 203 ద్వారా రాయలసీమ ప్రాజెక్టు చేపట్టారని, దీనికి నాటి తెలంగాణ ప్రభుత్వం మౌనం వహించి ఆ ప్రాజెక్టుకు పచ్చ జెండా ఊపిందన్నారు. రాయలసీమ ప్రాజెక్టు వల్ల శ్రీశైలంపై ఆధారపడిన తెలంగాణ ప్రాజెక్టుల పరిస్థితి ప్రశ్నర్థాకంగా మారాయన్నారు. 2014 తర్వాత నాటి సీఎం కేసీఆర్ 1200 టీఎంసీల నీరు బయట బేసిన్‌లకు తరలించారని విమర్శించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చాక నీటి తరలింపు పెరిగిందన్నారు.

నదీ జలాల పంపకాలు..

పరివాహక ప్రాంతం, జనాభా, సాగును దృష్టిలో పెట్టుకొని చేస్తారని, కానీ, కృష్ణా నీటి పంపకాల్లో దీనికి విరుద్ధంగా జరిగిందన్నారు. కృష్ణాలో తెలంగాణ పరివాహక ప్రాంతం 68శాతం ఉంటే.. కేటాయింపులు 33శాతంకు గత ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. నీటి ప్రాజెక్టుల విషయంలో కెసిఆర్ చేసిన పాపాలు తెలంగాణకు శాపాలుగా మారాయన్నారు. కృష్ణా నది జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా రాబట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, పెదగాని సోమయ్య మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,తూనం రోజా, నర్కుటి గజానంద్,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, కందాడి అచ్చిరెడ్డి, ధర్మారపు మహేందర్, గాండ్ల సంజీవ,ధరావత్ సోమన్న,జాటోత్ రవి నాయక్, బచ్చలి లక్ష్మణ్, బి.వెంకన్న యాదవ్, జలగం రామ్మూర్తి, ప్రవీణ్, వెంకన్న మాదిగ, మహేష్ యాదవ్,అరవింద్, మనోహర్, ప్రహ్లాద రావు, రాంబాబు, భరత్,ఎనగందుల శ్రీను, దేవుడు, బొలగాని శ్రీనివాస్,మోకాటి వెంకన్న, రోహిన్ కుమార్, సంతోష్ నాయక్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మగడ్డ తండాను గ్రామపంచాయతీ చేయాలి

- కలెక్టర్‌ను కోరిన తండావాసులు

నవతెలంగాణ-పాలకుర్తి



ఎల్లమ్మ గడ్డ తండాను గ్రామపంచాయతీగా చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తండావాసులు వినతి పత్రాన్ని అందజేశారు. తండాకు చెందిన గిరిజనులు బానోతు రమేష్ నాయక్, ఎల్ రాజేందర్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా చేయడంలో ఎల్లమ్మ గడ్డ తండాకు అన్యాయం జరిగిందని అన్నారు. బొమ్మెర గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ గడ్డ తండాను గ్రామపంచాయతీ చేస్తానని హామీ ఇచ్చి గ్రామ పంచాయతీ చేయకుండా ఎల్లమ్మ గడ్డాను అయ్యంగారి పల్లి గ్రామ పంచాయతీలో కలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లమ్మ గడ్డ తండాకు చుట్టూ నాలుగు తండాలు ఉన్నాయని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్లో గిరిజనులు కలెక్టర్కు వివరించారు. మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో ఎల్లమ్మ గడ్డ తండాను గ్రామపంచాయతీ చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.నరేష్, బి. వెంకన్న, బి. బిక్కు, బి. యాకయ్య, ఎల్.సురేష్, బి. రవి,ఎల్.రమేష్,జి.బిక్కు,బి. చిరంజీవి,కిషన్,బి.రాజు,బి.బిచ్చు, బి శ్రీనివాస్,ఎల్.సునీల్, ఎల్. లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



నేడు నల్లగొండలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమేశ్వర్ రావు అన్నారు. సోమవారం వడ్డెకొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కృష్ణ బేసిన్ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కేంద్రం నుండి తెలంగాణ సాగునీటి జలాల హక్కులను కాపాడుకోవడానికి కేసీఆర్ పోరాటం చేస్తాడని చెప్పారు. అనంతరం బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుకుని, ఆయన నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, గ్రామ రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబెర్ ఎండీ ముజీబుద్దీన్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమారస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, పెద్దవంగర మాజీఉపసర్పంచ్ శ్రీరాం రాము, నూనవత్ బాలు నాయక్, దంతాలపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

లింగాలఘనపురం : నేడు నల్గొండలో జరిగే కేసీఆర్ సభకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు లింగాలఘనపూర్ మండలం నుండి 500 మంది తరలి వెళ్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల కాంగ్రెస్ పాలనలో సాగుకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయని, అవగాహన రహితంగా ప్రభుత్వం కేఆర్ఎంబీని కేంద్రానికి అప్పగించడం వలన దక్షిణ తెలంగాణ ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ హక్కులను కాపాడుకోవడానికి నేటి సభ నాంది పలుకుతుందనిన్నారు.

కొత్తగూడెం ఎస్పీ పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమ వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బిరుదురాజు రోహిత్ రాజ్ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్పీ రోహిత్ రాజ్‌కు అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, బండి శ్రవణ్ కుమార్, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

తొర్రూరు సీఐగా సంజీవ్

నవతెలంగా-తొర్రూరు

తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా టి. సంజీవ్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పని చేస్తున్న సత్యనారాయణ మహబూబాబాద్ బీసీఆర్బీకి బదిలీ కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీఆర్బీలో పనిచేస్తున్న సంజీవ్ తొర్రూరు సిఐగా బాధ్యతలు చేపట్టారు. సిఐగా బాధ్యతలు చేపట్టిన సంజీవనం ఎస్ఐ జగదీష్ సిబ్బంది అభినందించారు.

పట్టణ మైనార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మున్ని బేగం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ పట్టణ మైనార్టీ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా మున్నీ బేగంను నియమించారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మండల మహిళా అధ్యక్షురాలు కామిని జయ, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల హామీలను అమలు చేయాలి

- విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్

నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్, ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్యామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిరుద్యోగ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, రెండు లక్షల ఉద్యోగాలకు మాట ఇచ్చిన ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఉపేందర్, వెంకట్, ప్రవీణ్, వెంకన్న పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించి సమాజానికి ఆదర్శంగా నిలిచిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ 1993-94 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు 2023 ఫిబ్రవరి 12న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. తాము చదివిన పాఠశాలకు గుర్తింపు ఉండే విధంగా సహాయం చేయాలని లక్ష్యంతో పాఠశాలకు లక్ష రూపాయల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం అభినందనీయమన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన 1993-94 విద్య సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వాటర్ ప్లాంట్ ద్వారా 400 మంది విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛమైన త్రాగునీరును సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని లక్ష్మాపూర్ బసనాగారం కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మాపూర్ గ్రామ అధ్యక్షునిగా చిలుక ప్రవీణ్ కుమార్, బసనాగారం గ్రామ అధ్యక్షునిగా శ్రీధర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మండల సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నుకున్న గ్రామాల కార్యకర్తలకు, అలాగే సమన్వయ కమిటీ సభ్యులకు, డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

కంప్యూటర్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ

నవతెలంగాణ-పాలకుర్తి

కంప్యూటర్ విద్యను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ సూచించారు. సోమవారం మండల కేంద్రంలో వికాస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు కంప్యూటర్ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థిని, విద్యార్థులందరూ కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస్ ఎడ్యుకేషన్ సెంటర్ నిర్వాకులు తోట హరీష్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కొడకండ్ల మండలాధ్యక్షులు ధరవత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్‌నాయక్,మైనార్టీసెల్ నాయకులు యాకూబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని మహేష్, గణపురం భాస్కర్, యాకుబ్ రెడ్డి, మామిండ్ల నరేందర్, కుమార్ , రాజిరెడ్డి,లావుడ్యా భాస్కర్, కిషన్ పాల్గొన్నారు.

మహిళా మండలాధ్యక్షురాళ్లకు నియామక పత్రాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలోని వివిధ మండలాలకు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లుగా నియామకమైన మహిళ నేతలకు నియామక పత్రాలను అందజేశారు. సోమవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత ఆదేశాల మేరకు డిసీసీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. నర్మెట మండల కమిటీ మహిళ అధ్యక్షురాలుగా దేవులపల్లి భాగ్యలక్ష్మి, తరిగొప్పుల మండలం మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా చొక్కారపు రమలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు మహిళలు కృషి చేయాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను మహిళలందరికీ అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతిలతోపాటు ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

పాలకుర్తి సీఐగా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి సీఐగా గట్ల మహేందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా రామగుండం కమిషనరేట్ పరిధిలో గల మందమర్రి సిఐగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డి పాలకుర్తి సీఐగా నియమిస్తూ వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. పాలకుర్తి సీఐగా పనిచేస్తున్న దేవనపల్లి విశ్వేశ్వర్ ధర్మసాగర్ సిఐగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి సర్కిల్ పరిధిలో గల పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సీఐ మహేందర్ రెడ్డికి పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు శుభాకాంక్షలు తెలిపారు.

పాలకుర్తి ఎస్సైగా సాయి ప్రసన్న కుమార్

పాలకుర్తి ఎస్సైగా మోడెం సాయి ప్రసన్న కుమార్‌ను నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా ఉత్తర్వులు జారీ చేయడంతో సోమవారం సాయి ప్రసన్న కుమార్ బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ ఇంతేజార్ గంజ్ ఎస్ఐగా పనిచేస్తున్న సాయి ప్రసన్నకుమార్ పాలకుర్తి ఎస్సైగా బదిలీపై రావడంతో, పాలకుర్తి ఎస్సైగా పనిచేస్తున్న తాళ్ల శ్రీకాంత్ విఆర్‌పై వెళ్లారు. ఎస్సైగా సాయి ప్రసన్న కుమార్ బాధ్యతలు స్వీకరించడంతో ఎస్సై లింగారెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలో రోడ్డు ప్రమాదానికి గురైై చికిత్స పొందుతున్న వ్యక్తి సోమవారం మృతి చెందారు. స్థానిక ఎస్సై జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం దంతాలపల్లి మండలం కుమార్యుంట్ల గ్రామానికి చెందిన తన టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని రిపేరు చేయించుకోవడం కోసమని తొర్రూర్‌కు వచ్చి షోరూంలో రిపేరు చేయించుకుని తిరిగి వెళుతుండగా వరంగల్ వైపు నుండి ఖమ్మం వెళుతున్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలుకాగా స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని ఎస్ఐ జగదీష్ తెలిపారు. మృతుడి కుమారుడుషేక్ యాసిన్ పాషా ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త తండాలో అజ్మీర శ్రీను తనకు జరిగిన అవమానన్ని భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నా సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. సోమవారం మృతుని బంధువులు తెలిపిన కథనం ప్రకారం.. వివరాలు మరిపెడ మున్సిపాలిటీ పరిధి కొత్తతండ చెందిన అజ్మీర శ్రీను(28)ఆయన తండ్రి అజ్మీర నరసింహాలపై అదే తండకు చెందిన ఇద్దరు వ్యక్తులు దాడి చేసినట్లు తెలిపారు. మాపై అన్యాయంగా దాడి చేశారని, అవమానాన్ని భరించలేక బాధతో అజ్మీర్ శ్రీను తన వ్యవసాయ బావి వద్ద వున్న పురుగుల మందు సేవించారు. స్థానికులు గుర్తించి అతన్ని హుటాహుటిన ఖమ్మం హాస్పిటల్‌కి తరలించగా పరిస్థితి విషమించడంతో అక్కడినుండి వరంగల్ ఎంజీఎంకు రెఫర్ చేశారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగాఅజ్మీర శ్రీను మృతికి కారకులైన భూక్యా వీరన్న, భూక్యా రవిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మృతుని భార్య అజ్మీర లలిత విలేకరులకు తెలిపారు. పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన శివరాత్రి అంజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. సోమవారం అంజయ్య పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు బీరు సోమేశ్వర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించి అంజయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు గోనె అశోక్, ప్రధాన కార్యదర్శి పొన్నాల రవి, కోశాధికారి తోడుసు మల్లేష్, సహాయక కార్యదర్శి లోంక సురేష్, మండల నాయకుడు గోనె మహేందర్, మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న, సీనియర్ నాయకులు సింగిరెడ్డి సత్తిరెడ్డి, యూత్ అధ్యక్షుడు ముస్కురాము, కోతి హరీష్, అనుముల రమేష్, కూస అనిల్, దామెర సోమయ్య, దామెర ప్రశాంత్, తోడుసు ఐలయ్య, కొడిశాల బాబు, అనుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో జనగామ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

టీఎన్జీవోస్ జనగామ జిల్లా డైరీని సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పర్మర్ పింకజ్, ఆర్డిఓ రామ్మూర్తిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ డైరీ ఆవిష్కరణ అభినందనీయమన్నారు. ఈ డైరీలో ఉద్యోగుల సమాచారం, జీవోలు ఉండడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌లకు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాటీఎన్జీవోస్ కార్యదర్శి పెండల శ్రీనివాస్, కోశాధికారి యండి హాఫిజ్, అసోసియేట్ అధ్యక్షులు రాజనర్సయ్య, ఉపాధ్యక్షులు కొండా సంపత్ కుమార్, నదీమ్ షాజీ, రాజేష్ ఉప్పలయ్య పూర్ణిమ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున శ్రీధర్ బాబు,జనగాం సిటీ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మధు, స్టేషన్గన్పూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జగదీష్, సత్యనారాయణ, పాలకుర్తి యూనిట్ అధ్యక్షులు చందర్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.